# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


సూర్యాపేట | సోమవారం | 16-03-2026 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 5 | సంచిక:104 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## వైరముత్తుకు పవన్ అభినందనలు..

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ప్రతిష్ఠాత్మక జ్ఞానపీఠ్ పురస్కారానికి ఎంపికైన ప్రముఖ తమిళ కవి, సినీ గేయ రచయిత వైరముత్తుకు ఆయన తెలిపిన శుభాకాంక్షలపై గాయని చిన్మయి శ్రీపాద తీవ్రంగా స్పందించారు. లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అభినందనలు చెప్పడమేంటని ఆమె ప్రశ్నించారు.





### నెతన్యాహు మృతిపై
## వదంతులు

- స్పష్టతనిచ్చిన ఇజ్రాయెల్ పీఎం కార్యాలయం
- ఈ వార్తలన్నీ 'ఫేక్ న్యూస్' అని కొట్టిపారేసింది

ఇంటర్నెట్ డెస్క్,మార్చి15

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మరణించారని లేదా హత్యకు గురయ్యారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఆయన కార్యాలయం తీవ్రంగా ఖండించింది. ఈ వార్తలన్నీ 'ఫేక్ న్యూస్' అని కొట్టిపారేసింది. ప్రధాని నెతన్యాహు క్షేమంగా, ఆరోగ్యంగా ఉన్నారని అధికారికంగా స్పష్టం చేసింది.గత కొన్ని రోజులుగా నెతన్యాహుకు సంబంధించి ఓ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది.




### హుజూర్ నగర్ 'మోడల్ కాలనీ' ఇళ్ల కేటాయింపుపై
## వెల్లువెత్తుతున్న నిరసనలు.!

**మంత్రి ఆదేశాలు బేఖాతర్..?**

8

### సింగిల్ బెడ్ రూమ్ ఇళ్లపై పారదర్శకత ఎక్కడ..?

- అధికారుల నిర్లక్ష్యం లో నిజమెంత..?
- అధికారులకు పదేపదే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన మంత్రి..!
- మంత్రి ఉత్తమ్ స్పందనపైనే అందరి కళ్లు..!

హుజూర్ నగర్,మార్చి15,(నిజం చెపుతాం)

హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని ఫణిగిరి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ కాలనీ ఇళ్ల కేటాయింపు వ్యవహారం ఇప్పుడు నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. శనివారం అధికారులు 805 మంది లబ్ధిదారులతో కూడిన డ్రాఫ్ట్ జాబితాను విడుదల చేసినప్పటికీ, అందులో అసలైన నిరుపేదలకు చోటు దక్కలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎలాంటి పైరవీలకు తావులేకుండా, కేవలం అర్హులైన పేదలకే ఇళ్లు అందాలి" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులకు పదేపదే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

### రైల్వే ప్రయాణికులకు
## గుడ్ న్యూస్

**ఇక సూపర్‌ఫాస్ట్ వేగంతో టికెట్ బుకింగ్!**

న్యూఢిల్లీ,మార్చి15,(నిజం చెపుతాం)



భారతీయ రైల్వే ప్రయాణికులకు శుభవార్త. సుమారు 40 ఏళ్లుగా వినియోగంలో ఉన్న పాత టికెట్ రిజర్వేషన్ సాఫ్ట్‌వేర్‌కు రైల్వే శాఖ వీడ్కోలు పలకనుంది. దాని స్థానంలో అత్యంత వేగవంతమైన, ఆధునిక టెక్నాలజీతో కూడిన కొత్త ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ )ను అందుబాటులోకి తేనుంది.

### మార్చి 22న రైతు భరోసా
## నిధులు విడుదల

**- రూ.9,000 కోట్ల రైతు భరోసా నిధులు రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లోకి**

హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం)



తెలంగాణ రైతులకు ప్రభుత్వం మరో శుభవార్త అందించింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద తొలి విడత నిధులను ఈ నెల 22న విడుదల చేయాలని నిర్ణయించింది. సిద్దిపేట జిల్లా నర్మెట్టలో నిర్వహించే కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో నిధులను జమ చేయనున్నారు. రైతు భరోసా నిధుల విడుదలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు.



### హర్మూజ్ తర్వాత మరో
## జలసంధి బంద్?

- బాబ్ ఎల్-మాండెబ్‌పై హౌతీల గురి
- ప్రపంచ వాణిజ్యానికి మరో ముప్పు
- ఇరాన్ మిత్రపక్షమైన యెమెన్‌లోని హౌతీ రెబల్స్.

ఇంటర్నెట్ డెస్క్,మార్చి15

ఇరాన్‌తో అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఇప్పటికే కీలకమైన హర్మూజ్ జలసంధి మూసుకుపోగా ఇప్పుడు ప్రపంచ వాణిజ్యానికి మరో ముప్పు పొంచి ఉంది. ఇరాన్ మిత్రపక్షమైన యెమెన్‌లోని హౌతీ రెబల్స్.. ఎర్ర సముద్రంలోని బాబ్ ఎల్–మాండెబ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై దాడులు పునఃప్రారంభిస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఒకేసారి రెండు ప్రధాన సముద్ర మార్గాలు స్తంభించిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యకు ప్రతిస్పందనగానే హౌతీలు ఈ బెదిరింపులకు దిగుతున్నారు.

### నేడు 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల
## షెడ్యూల్ విడుదల!

- దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల
- పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి శాసనసభలకు ఎన్నికల
- ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ ప్రెస్ కాన్ఫరెన్స్

న్యూఢిల్లీ,మార్చి15,(నిజం చెపుతాం)




దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) నేడు ప్రకటించనుంది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళ, అసోం, పుదుచ్చేరి శాసనసభలకు ఎన్నికల తేదీలను ఈరోజు సాయంత్రం 4 గంటలకు నిర్వహించే మీడియా సమావేశంలో అధికారులు వెల్లడించనున్నారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ ప్రెస్ కాన్ఫరెన్స్ జరగనుంది.




### పశ్చిమాసియాకు ఆగని
## విమానాలు

**72 సర్వీసులు నడుపుతున్న ఎయిర్ ఇండియా**

న్యూఢిల్లీ,మార్చి15,(నిజం చెపుతాం)

పశ్చిమాసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమాన సేవలను కొనసాగిస్తున్నాయి. ఆదివారం (మార్చి 15) ఒక్కరోజే పశ్చిమాసియా దేశాలకు, అక్కడి నుంచి భారత్‌కు కలిపి మొత్తం 72 షెడ్యూల్డ్, నాన్–షెడ్యూల్డ్ విమానాలను నడపనున్నట్లు ఈ సంస్థలు ప్రకటించాయి.

### 29 రాష్ట్రాల్లో వాణిజ్య గ్యాస్ సిలిండర్ల
## పంపిణీ షురూ!

- దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సరఫరాపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు
- గ్యాస్ సిలిండర్ల నిల్వ, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు

న్యూఢిల్లీ,మార్చి15,(నిజం చెపుతాం)



దేశవ్యాప్తంగా వంటగ్యాస్ సరఫరాపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. 29 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాతా శర్మ శనివారం వెల్లడించారు. గ్యాస్ సిలిండర్ల నిల్వ, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు, దాడులను ముమ్మరం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.



### నేపాల్‌లో ఘోర
## రోడ్డు ప్రమాదం

**ఏడుగురు భారత యాత్రికుల మృతి**

ఇంటర్నెట్ డెస్క్,మార్చి15

నేపాల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మనకమాన ఆలయాన్ని దర్శించుకుని తిరిగి వస్తున్న భారత యాత్రికుల బస్సు లోయలో పడిపోవడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన గోర్ఖా జిల్లాలో శనివారం సాయంత్రం జరిగింది.గోర్ఖా జిల్లాలోని షాహిద్ లఖన్ రూరల్ మున్సిపాలిటీ పరిధిలోని కాంతార్ ప్రాంతంలో బస్సు అదుపుతప్పి లోయలో పడిపోయిందని జిల్లా పోలీస్ అధికారి, డీఎస్పీ రాజ్ కుమార్ శ్రేష్ఠ తెలిపారు. ప్రమాద సమయంలో బస్సులో డజనుకు పైగా ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.

## డ్రగ్స్ టెస్టుకు నేను సిద్ధం

- కాంగ్రెస్ సవాల్ స్వీకరించిన కేటీఆర్
- డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలి
- అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు ఈ పరీక్ష చేయించుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మార్చి15,(నిజం చెపుతాం)



బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాను డ్రగ్స్ టెస్టుకు సిద్ధంగా ఉన్నానని ఆదివారం ప్రకటించారు. మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీ వ్యవహారంలో కాంగ్రెస్ నేతలు విసిరిన సవాల్‌ను ఆయన స్వీకరించారు. డ్రగ్స్ వాడేవారు ఎవరైనా, ఏ పార్టీకి చెందినవారైనా చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు."ఏ టెస్టుకైనా నేను సిద్ధమని ఇప్పటికే చాలాసార్లు చెప్పాను.

## కాన్షీరామ్‌కు 'భారతరత్న' ఇవ్వండి

- ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ లేఖ
- భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారు



న్యూఢిల్లీ,మార్చి15,(నిజం చెపుతాం)

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు, బహుజన నేత కాన్షీరామ్‌కు మరణానంతరం భారతరత్న పురస్కారం ప్రదానం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రధానికి ఓ లేఖ రాశారు. కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయన సేవలను స్మరించుకుంటూ ఈ విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ తన లేఖలో పేర్కొన్నారు. భారత రాజకీయాల స్వరూపాన్నే కాన్షీరామ్ మార్చారని రాహుల్ కొనియాడారు. తన ఉద్యమాల ద్వారా బహుజనుల్లో, పేదల్లో రాజకీయ చైతన్యం నింపారని తెలిపారు. వారి ఓటు, గళం, ప్రాతినిధ్యం ఎంతో ముఖ్యమని గుర్తుచేశారని, ఈ దేశం అందరిదీ అని చాటిచెప్పారని వివరించారు.

# కొమరం లక్ష్మణరావుకు గౌరవ డాక్టరేట్

### అభినందించిన టీఎస్ఎఫ్‌డీసీ చైర్మన్ పొదెం వీరయ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ, మణుగూరు మార్చి 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆదివాసీ నాయకులు, ఏఈఓ కొమరం లక్ష్మణరావు అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. సామాజిక సేవలో ఆయన చేసిన కృషిని గుర్తిస్తూ, భారత ప్రభుత్వం మరియు నీతి ఆయోగ్‌కు అనుబంధంగా ఉన్న ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయనకు 'గౌరవ డాక్టరేట్' ప్రదానం చేసింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య లక్ష్మణరావు నివాసానికి స్వయంగా వెళ్లి, ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివాసీల అభ్యున్నతికి లక్ష్మణరావు కృషి చేయాలని ఆయన తెలిపారు, పొదెం వీరయ్య సన్మాన అనంతరం పొదెం వీరయ్య మాట్లాడుతూ.. కొమరం లక్ష్మణరావు సుదీర్ఘ కాలంగా ఆదివాసీల మరియు అనగారిన వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. వృత్తిరీత్యా ఏఈఓగా ఉంటూనే, సామాజిక బాధ్యతగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.

ఈ గౌరవ డాక్టరేట్ రావడం పినపాక ప్రాంతానికే గర్వకారణమని, రానున్న రోజుల్లో కూడా ఆయన తన సేవా కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తూ ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని లక్ష్మణరావుకు అభినందనలు తెలిపారు.

# తాటి చెట్టు పై నుంచి పది గీత కార్మికుడు మృతి



కల్లూరు మార్చి15 ( నిజం న్యూస్)తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి. కల్లూరు మండలం రఘునాథ బంజర్ గ్రామానికి చెందిన బండి నరసింహారావు 48 ఆదివారం ఉదయం సమయంలో తాటికల్లు గీత సమయంలో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు భార్య ధనలక్ష్మి , కుమారుడు తెలిపారు. అతనికి భార్య పిల్లలు ఉన్నారు. తాటి చెట్టు పై పడగానే సమీపంలోని గీత కార్మికులు కల్లూరు లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు అతని మృతి పట్ల గ్రామంలోని సర్పంచ్ పలువురు రాజకీయ పార్టీల నాయకులు ప్రముఖులు భౌతిక దేహమును సందర్శించి నివాళులర్పిస్తూ కుటుంబానికి ఓదార్పును ధైర్యాన్ని ఇస్తున్నారు అకస్మాత్తుగా మృతి చెందడం పట్ల గ్రామంలో విషాద ఛాయలు అనుముకున్నాయి. కుమారుడు పిర్యాదు మేరకు పోలీసులు వారు దర్యాప్తు చేస్తున్నారు.

# పోచారంలో రక్తదాన శిబిరం

### తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఏర్పాటు చేసిన సర్పంచ్ కట్ట ధనమ్మ



కల్లూరు మార్చి 15(నిజం న్యూస్): రక్తహీనత వ్యాధి తలసేమియా వ్యాధిగ్రస్తుల పిల్లల కోసం మండల పరిధిలోని పోచారం గ్రామపంచాయతీ నందు గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆదివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ పర్యవేక్షణలో దాతల నుండి రక్తాన్ని స్వీకరించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ సర్పంచ్ కట్టా ధనమ్మ మాట్లాడుతూ తల సేమియా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి సామర్థ్యాన్ని బట్టి నెలలో కనీసం రెండుసార్లు రక్తాన్ని ఎక్కించాల్సి ఉంటుందని అటువంటి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతి ఒక్కరు మానవత్వంతో స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. మనం చేసే చిన్న సహాయం ఒక పిల్లాడి జీవితాన్ని నిలబెడుతుందంటే అంతకంటే మించిన మానవత్వం ఏముంటుందని అన్నారు. కళ్ళముందే కొడుకు అనారోగ్యంతో తల్లడిల్లుతుంటే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతమన్నారు.

కొంతమందికి రక్తదానం చేయాలని ఉన్నప్పటికీ రక్తదాన విషయంలో లేనిపోని అపోహలతో ఆలోచనలు చేస్తుంటారని కానీ ఒకసారి రక్తదానం చేసిన వ్యక్తి మరల మూడు నెలల తర్వాత నిరభ్యంతరంగా రక్తదానం చేయొచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కట్ట అజయ్ కుమార్,సంకల్ప సేవా సంస్థ నిర్వాహకులు రవిచంద్ర,తాళ్లూరి శ్రీను, రాఘవరావు, భద్రం,రమేష్, ప్రసాదరావు, జనార్ధన్,వేల్పుల జానీ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర సరస్వతీ క్షేత్రంలో ఆవిష్కరణల జాతర





### గ్రామీణ సాంకేతికతకు 'అంతఃప్రజ్ఞ' పట్టాభిషేకం!



బాసర, మార్చి 15: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):..నిర్మల్ జిల్లాలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ), బాసర్‌లో నిర్వహిస్తున్న 'అంతఃప్రజ్ఞ 2ఖ26' వేడుకలు మూడవ రోజుకు చేరుకున్నాయి. దేశంలోనే అతిపెద్ద గ్రామీణ సాంకేతిక ఉత్సవంగా గుర్తింపు పొందిన ఈ వేడుకల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన 'ఆవిష్కరణల ప్రదర్శన' భవిష్యత్ ఇంజినీర్ల మేధస్సుకు అద్దం పట్టింది. విద్యార్థులు రూపొందించిన వినూత్న నమూనాలు, సామాజిక ప్రయోజనకరమైన యంత్ర పరిజ్ఞానం సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

రసాయన శాస్త్ర విభాగం: పర్యావరణ హిత ఆవిష్కరణలు

రసాయన శాస్త్ర విభాగాధిపతి ఎస్. వినయ్ కుమార్ పర్యవేక్షణలో విద్యార్థులు పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ముఖ్యంగా వ్యవసాయ వ్యర్థాలైన వరి పొట్టును ఉపయోగించి ప్రకృతికి ఎటువంటి హాని చేయని 'శుద్ధి ద్రావణాన్ని' (డిటర్జెంట్) తయారు చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే ప్లాస్టిక్ కాలుష్యానికి అడ్డుకట్ట వేసేలా 'జీవ ప్లాస్టిక్' నమూనాను, సామాన్యులకు అందుబాటులో ఉండేలా అతి తక్కువ ఖర్చుతో కూడిన 'నీటి వడపోత యంత్రాన్ని' ప్రదర్శించి తమ ప్రతిభను చాటారు.

లోహక్రియ – పదార్థ శాస్త్ర విభాగం: శక్తి వనరుల పొదుపు

లోహక్రియ మరియు పదార్థ శాస్త్ర విభాగాధిపతి ఎ. కిరణ్ కుమార్ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఇంధన పొదుపుపై దృష్టి సారించారు. సూర్యకాంతిని గరిష్ఠంగా గ్రహించి శక్తిని నిల్వ చేసే 'పొద్దుతిరుగుడు సౌర శక్తి' నమూనా ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో పాటు వేడికి లోహాలు వ్యాకోచించే తీరును వివరించే 'ద్విలోహ పట్టీ' ప్రయోగం, ఖనిజాల నుంచి మలినాలను వేరు చేసే 'అయస్కాంత వేర్పాటు' పద్ధతులను విద్యార్థులు ఆచరణాత్మకంగా వివరించారు.

నిర్మాణ శాస్త్ర విభాగం: ఆధునిక నిర్మాణ రీతులు

నిర్మాణ శాస్త్ర (సివిల్) విభాగాధిపతి ఎస్. కె. ఖలీల్ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు సంబంధించిన ఆవిష్కరణలు చోటుచేసుకున్నాయి. మురుగునీటిని తిరిగి వినియోగించుకునేలా చేసిన 'మలినజల శుద్ధి ప్రక్రియ' నమూనా ప్రశంసలు పొందింది. భారీ భవనాలను సురక్షితంగా పైకి ఎత్తడానికి ఉపయోగించే 'ద్రవపీడన యంత్ర' (హైడ్రాలిక్ జాక్) వ్యవస్థను విద్యార్థులు ప్రదర్శించారు. భవనాల్లో ఉష్ణోగ్రతను నియంత్రించి విద్యుత్ ఆదా చేసే 'ఉష్ణ శక్తి నిల్వ' పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు.

యంత్ర శాస్త్ర విభాగం: వాహన ప్రదర్శన

యంత్ర ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'వాహన ప్రదర్శన' యువతను కట్టిపడేసింది. వివిధ రకాల మోటారు వాహనాల అంతర్గత పనితీరు, ఇంజిన్ల నమూనాలు మరియు వాహన రంగంలో వస్తున్న అత్యాధునిక మార్పులను విద్యార్థులు వివరించారు. యంత్రాల రూపకల్పనలో పాటిస్తున్న వినూత్న శైలిని సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.

అభినందనల జల్లు

ఈ ప్రదర్శనలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, ప్రత్యేక అధికారి ప్రొఫెసర్ ఈ. మురళి దర్శన్ సందర్శించి విద్యార్థులను ఉత్సాహపరిచారు. గ్రామీణ విద్యార్థుల ఆలోచనలు దేశాభివృద్ధికి దిక్సూచిలా ఉన్నాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక సమన్వయకర్త జంగలే స్వప్నిల్, వివిధ విభాగాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో పర్యాటక కళ..





### సినీ నటి ఐశ్వర్య రాజేష్ చేతుల మీదుగా 'వండర్ లాండ్' ప్రారంభం

### హాజరైన రాజకీయ ప్రముఖులు ప్రజా ప్రతినిధులు

నిర్మల్ మార్చి 15 నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం ):..నిర్మల్ జిల్లా కేంద్రంలో పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తూ అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 'నిర్మల్ వండర్ లాండ్' వినోద కేంద్రం ఆదివారం మార్చి 15న వైభవంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీ నటి ఐశ్వర్య రాజేష్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి వండర్ లాండ్ ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిర్మల్ పట్టణ శివార్లలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇలాంటి భారీ వినోద కేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి ఒడిలో వాటర్ రైడ్లు, ఆహ్లాదకరమైన ఉద్యానవనాలు సందర్శకులకు కొత్త అనుభూతిని ఇస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బిజెపి, కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీల కీలక నేతలు, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరై వండర్ లాండ్ లోని సౌకర్యాలను పరిశీలించారు. నిర్వాహకులు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, గంగిశెట్టి ప్రవీణ్ తదితరులు అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి జిల్లా అభివృద్ధిలో భాగంగా ఇలాంటి ప్రాజెక్టులు రావడం శుభపరిణామమని కొనియాడారు. వేసవి సెలవుల్లో జిల్లా ప్రజలకు, ముఖ్యంగా విద్యార్థులకు ఈ వండర్ లాండ్ ఒక గొప్ప పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సినీ నటి ఐశ్వర్య రాజేష్ ను చూడటానికి మరియు ప్రారంభోత్సవ వేడుకను వీక్షించడానికి జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో జనం తరలివచ్చారు. వాటర్ పార్క్ లోని సాహసోపేతమైన రైడ్లు, స్విమ్మింగ్ పూల్స్, రెయిన్ డ్యాన్స్ వంటి సదుపాయాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆట స్థలాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రారంభోత్సవం రోజే సందర్శకులతో వండర్ లాండ్ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. అత్యాధునిక భద్రతా ప్రమాణాలు, రుచికరమైన ఆహారం అందించే ఫుడ్ కోర్టులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. నిర్మల్ జిల్లా పర్యాటక మ్యాప్ లో ఈ వండర్ లాండ్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బహుజన ఆశాజ్యోతి కాన్షీరాం ఆశయ సాధనే లక్ష్యం

### హాజరైన బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి కార్యచరణ సమితి నాయకులు







నిర్మల్ మార్చ్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి: నిజం చెపుతాం):...నిర్మల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీవోస్) భవనంలో ఆదివారం బహుజన రాజ్యాధికార సంకల్పకర్త, మాన్యవర్ కాన్షీరాం జయంతి వేడుకలను బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉమ్మడి కార్యచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

**సమాజ మార్పుకు కాన్షీరాం బాటలు:**

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాతర్ల హరీష్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు ఆచరణాత్మక రూపాన్ని ఇచ్చిన మహనీయుడు కాన్షీరాం అని కొనియాడారు. కేవలం ఓటు హక్కుతోనే సామాజిక మార్పు సాధ్యమని నిరూపించిన యోధుడు ఆయని పేర్కొన్నారు. అణగారిన వర్గాలు కేవలం యాచకులుగా కాకుండా, పాలకులుగా ఎదగాలన్నదే ఆయన జీవిత లక్ష్యమని గుర్తుచేశారు.

**యువతకు స్ఫూర్తి - ఐక్యమత్యమే బలం:**

కాన్షీరాం అందించిన సిద్ధాంతాలను నేటి యువత అందిపుచ్చుకుని ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం, సమాన హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని, అప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అని స్పష్టం చేశారు. బలహీన వర్గాల సాధికారత కోసం నిరంతరం శ్రమించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఆకాంక్షించారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు:**

ఈ కార్యక్రమంలో ఉమ్మడి కార్యచరణ సమితి జిల్లా స్థాయి నాయకులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దిమ్మదుర్తిలో ఆధ్యాత్మిక శోభ..

# వైభవంగా ఆలయ వార్షికోత్సవాలు

### - భక్తిశ్రద్ధలతో రత్నాల పోచమ్మ, లక్ష్మీనరసింహ స్వామికి పూజలు

### ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు



దిమ్మదుర్తి, మార్చి 15: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా దిమ్మదుర్తి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామ దేవత రత్నాల పోచమ్మ తల్లి మరియు లక్ష్మీనరసింహ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

అంగరంగ వైభవంగా వేడుకలు

వార్షికోత్సవం సందర్భంగా ఆలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలు కనులపండువగా సాగాయి.

గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు

ఆలయానికి చేరుకున్న కూచాడి శ్రీహరి రావుకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవదేవులను ప్రార్థించినట్లు తెలిపారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని ఆయన కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ ప్రతినిధులు మరియు దిమ్మదుర్తి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# భైంసాలో 'మమతా క్లినిక్' ప్రారంభం





భైంసా, మార్చి 15: (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం):...పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువయ్యాయి. భైంసా పట్టణంలో డాక్టర్ కాశీనాథ్ నూతనంగా ఏర్పాటు చేసిన మమతా క్లినిక్ ఆసుపత్రిని ముధోల్ శాసన సభ్యులు పవార్ రామారావు పటేల్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రి సేవలను అందుబాటులోకి తెచ్చిన అనంతరం ఆయన వార్డులను పరిశీలించారు.

వైద్యం సామాన్యుడికి అందుబాటులో ఉండాలి: ఎమ్మెల్యే రామారావు పటేల్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భైంసా వంటి ప్రాంతాల్లో ఆధునిక వైద్య సదుపాయాలు రావడం శుభపరిణామమని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యవసర చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా, స్థానికంగానే నాణ్యమైన వైద్యం అందడం అభినందనీయమని పేర్కొన్నారు. వైద్యులు సేవా దృక్పథంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

తక్కువ ఖర్చుతోనే మెరుగైన చికిత్స: డాక్టర్ కాశీనాథ్

ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ కాశీనాథ్ మాట్లాడుతూ.. మమతా క్లినిక్ ద్వారా సామాన్యులకు భారం కాకుండా, అత్యంత తక్కువ ఖర్చుతో ఆధునిక చికిత్స అందించడమే తమ లక్ష్యమని వివరించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మెరుగైన సేవలందిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

హాజరైన ప్రముఖులు

ఈ ప్రారంభోత్సవ వేడుకలో భైంసా మున్సిపల్ చైర్మన్ తుమోళ్ళ దత్తు, స్థానిక వార్డు కౌన్సిలర్లు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వైద్యులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు. ఆసుపత్రి ప్రారంభంతో స్థానికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# రెడ్డిక సంఘం జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం

**అంక శంకర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రతినిధులు**

**ఘనంగా సన్మానం.. అంక శంకర్ కు శుభాకాంక్షలు**

**రెడ్డక సంఘం అధ్యక్షుడిని కలిసిన యువజన ప్రతినిధులు**

**అంక శంకర్ కి పూలమాలలతో ఘన సన్మానం**

**మర్యాదపూర్వకంగా కలిసిన ఎడపల్లి శ్రీనాథ్, రేకుల అశోక్ బృందం**



మార్చ్ 15 (నిర్మల్ జిల్లా ప్రతినిధి నిజం చెపుతాం)రెడ్డిక సంఘం జిల్లా అధ్యక్షులు అంక శంకర్ ని ఆదివారం పలువురు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. సంఘం బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడుతూ, భవిష్యత్తులో చేపట్టబోయే సేవా కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి శ్రీనాథ్, రేకుల అశోక్, అంక మహేష్, హరీష్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలియజేశారు.

# కలమడుగు గ్రామానికి చెందిన సరోజనని పరామర్శించిన భూక్య జాన్సన్ నాయక్!!



జన్నారం,మార్చ్ 15,(నిజం చెపుతాం న్యూస్)జన్నారం మండలం కలమడుగు గ్రామానికి చెందిన శ్రీపెల్లి సరోజ గత కొంతకాలంగా అస్వస్థతతో నిజామాబాద్‌లోని మనోరమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సరోజ వద్దకు వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని,అందుతున్న వైద్యం గురించి జాన్సన్ నాయక్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి వైద్యులతో మాట్లాడి,ఆమెకు ఎటువంటి లోటు లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని,త్వరగా కోలుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ,భరోసా ఇచ్చారు.ఈ పర్యటనలో జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నీటి వేళ.. కడుపు నింపే సాయం:శంకరవ్వ కుటుంబానికి శివశక్తి సంస్థ భరోసా!!



జన్నారం,మార్చ్ 15,(నిజం చెపుతాం న్యూస్)మృత్యువు మిగిల్చిన వేదన ఒకవైపు..పేదరికం వేధించే ఆకలి మరోవైపు..ఆ నిరుపేద కుటుంబాన్ని చూసి 'శివశక్తి సామాజిక సంక్షేమ సంస్థ' మనసు ద్రవించింది.జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన పాదం శంకరవ్వ మృతితో పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమె కుటుంబానికి సంస్థ సభ్యులు నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే..పేదరికంలో మగ్గుతున్న శంకరవ్వ కుటుంబ పరిస్థితిని సంస్థ సభ్యుడు ఉప్పు సురేష్,ఫౌండర్ పాలజి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన శ్రీనివాస్ ఆదివారం గ్రామ సభ్యులు బాధిత కుటుంబానికి నిత్యవస సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అడ్మిన్ సేపూరు గోపాల్ మాట్లాడుతూ..ఆపదలో ఉన్న పేదలకు చేయూతనివ్వడమే సంస్థ ప్రధాన ఆశయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న రోటిగూడ ఉప సర్పంచ్ గాజుల సత్తయ్య,మాజీ సర్పంచ్ ఉప్పు శ్రీనివాస్ శివశక్తి కమిటీని కొనియాడారు.ఈ సేవా కార్యక్రమంలో కొంతం తిరుపతి,పల్లె లచ్చన్న,పులిశెట్టి శేఖర్,నరెడ్ల భూమేష్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొని బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికులకు సన్మానం...




నాగారం మార్చి 15. నిజం చెపుతాం...ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఫణిగిరి గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికులను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి , ఉప సర్పంచ్ వల్లాల భాను ప్రకాష్ యాదవ్ పాల్గొని పారిశుద్ధ కార్మికుల సేవలను ప్రశంసించారు. గ్రామాభివృద్ధి మరియు పరిశుభ్రత కోసం వారి సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వట్టే సురేష్ , గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామిరెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు పానగంటి నరసింహారెడ్డి , ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మీకాంత్ , వార్డ్ మెంబర్లు మరియు గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం చివరలో పారిశుద్ధ కార్మికులకు అభినందనలు తెలియజేసి, గ్రామ పరిశుభ్రత కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు

# చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలి

**విజ్ఞానం ,వినోదం , ఆనందం లక్ష్యాలను క్లబ్ నెరవేర్చాలి-**

**కోదాడ పబ్లిక్ క్లబ్ జనరల్ బాడీ సమావేశం లో ఏక గ్రీవ తీర్మానాలు-**

**నూతన పాలక వర్గం ఎన్నిక కు నామినేషన్ లు.**



కోదాడ, మార్చి 15( నిజం చెపుతాం )చైతన్యానికి మారుపేరుగా కోదాడ పబ్లిక్ క్లబ్ నిలవాలని పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్నారు. ఆది వారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. విజ్ఞానం వినోదం ఆనందం లక్ష్యాలతో ఏర్పడ్డ క్లబ్ ఆ లక్ష్యాలను ముందుకు సాగే విధంగా సభ్యులు సహకరించాలన్నారు. క్లబ్ సామాజిక సేవలను ముందుకు తీసుకెళ్ళాలన్నారు.ఈ సందర్భంగా గత రెండేళ్ల కాలంలో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జమాఖర్చుల వివరాలను కార్యదర్శి నివేదికలో కార్యదర్శి రాంబాబు సభ్యుల ముందు చదివి వినిపించారు. కార్యదర్శి నివేదికను సభ్యులు ఏకగ్రీవంగా చప్పట్లతో ఆమోదించారు. నూతన పాలకవర్గానికి ఎన్నికల అధికారిగా ఎస్ ఆర్ కె మూర్తి వ్యవహరిస్తూ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేశారు. కాగా అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలు పదవులకు పలువురు నామినేషన్లు వేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగుతుందని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో సీనియర్ క్లబ్ సభ్యులు ముత్తవరపు పాండురంగారావు, రావెళ్ల సీతారామయ్య, చిన్నపరెడ్డి, ఆవుల రామారావు, భారత రెడ్డి, సత్తిబాబు, రామిరెడ్డి, వేనేపల్లి సత్యనారాయణ, వేణుగోపాలరావు, కారు మంచి సత్యనారాయణ, వేనేపల్లి వెంకటేశ్వరరావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఎయిర్ ఫోర్స్ వెంకట్ రెడ్డి, కొత్త బ్రహ్మయ్య, కత్రం సీతారాం రెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సానిటరీ కార్మికులకు సన్మానం

**- ప్రజపాలన ప్రగతి ప్రణాళికలో ప్రత్యేక కార్యక్రమం**



నాగారం, మార్చ్ 15.నిజం చెపుతాం...నాగారం మండల కేంద్రంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం సానిటరీ కార్మికులను ఘనంగా సన్మానించారు. గ్రామ పరిశుభ్రతకు నిరంతరం సేవలందిస్తున్న సానిటరీ కార్మికుల కృషిని గుర్తిస్తూ వారికి శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధిలో సానిటరీ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు.గ్రామాన్ని శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉంచడంలో వారి సేవలు అమూల్యమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుంచి పడి గాయపడిన గీత కార్మికుని పరామర్శ



నాగారం, మార్చ్ 15.నిజం చెపుతాం...నాగారం మండలం వర్ధమానుకోట గ్రామానికి చెందిన గీత కార్మికుడు బుర్ర యల్లగౌడ్ (36) తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడటంతో వెన్నుపూస విరిగిన ఘటన చోటుచేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు ప్రైవేట్ వాహనంలో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న యల్లగౌడ్‌ను కల్లు గీత కార్మిక సంఘం (ఖ+ఖూ) సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఈ పేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. బాధితుడికి తక్షణం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా రూ.15,000 ఆర్థిక సహాయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బత్తుల జనార్ధన్, నాగారం మండల అధ్యక్షుడు మొగుళ్ల మహేష్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల నరసయ్య, బాలగోని మురళి, వర్ధమానుకోట సొసైటీ అధ్యక్షుడు ఆకుల నాగయ్య తదితరులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం నార్సింగ్ గ్రామం.

**.25 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి.**



దుబ్బాక ఇంచార్జ్ 15( నిజం చెపుతాం )నార్సింగి మండలం నార్సింగి గ్రామంలో గ్రామ అభివృద్ధి పనులకు శుభారంభం జరిగింది. నార్సింగి మండల కేంద్ర పరిధిలో, గ్రామాభివృద్ధి కోసం చీ=+జుూ నిధుల ద్వారా సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం మంజూరైన రూ.25 లక్షల విలువైన పలు పనులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నార్సింగి సర్పంచ్ సుజాత మల్లేష్ గౌడ్, ఉప సర్పంచ్ ఎన్నం రాజేందర్ రెడ్డి, వార్డు మెంబర్ జానీ రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్, బాచి, నరేష్, రాజేందర్, దేవిక రాజశేఖర్, సంపత్ రెడ్డి, అంచనూరి రాజేష్, బాలరాజ్ గౌడ్, జహీర్ ఖాన్, టి. స్వామి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.

దుబ్బాక ఇంచార్జ్ 15 (నిజం చెపుతాం )మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో, ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు.మిరుదొడ్డి మండలం అందె గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారు మరియు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కొత్త ఇళ్లలోకి గృహ ప్రవేశం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్ ప్రశిక్షణ శిబిరం



అలుపెరగని పోరాటం.. ఆగిపోని ప్రయాణం.. ఇదే బిజెపి కార్యకర్త నిరంతర ధ్యేయం – ముచ్చర్ల జనార్దన్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులుఊర్కొండన మార్చ్ 15 నిజం చెపుతాం"పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్ – 2026"లో మండల ప్రశిక్షణ శిబిరం భాగంగా.జడ్చర్ల టౌన్, మిడ్జిల్ మరియు ఊరుకొండ మండలాల కార్యకర్తలతో శిక్షణ శిబిరం రెండు రోజులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ పద్మజ , బిజెపి పాలమూరు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి , బిజెపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బ్రహ్మాచారి , అయ్యగారి ప్రభాకర్ గారు, విద్యాసాగర్ , బాలా త్రిపుర సుందరి మరియు మూడు మండలాల భాజపా మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు మండల ముఖ్య కార్యకర్తలతో శిక్షణ తరగతులతో కూడిన సమావేశాలు జరిగాయి.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సఫాయి కార్మికులను సన్మానించిన గ్రామ సర్పంచ్



**. రేకుల నరసింహారెడ్డి.**

**. ఉప సర్పంచ్ సోక్కం భారతమ్మ**

దుబ్బాక ఇన్చార్జ్ 15 ( నిజంచెపుతాం )గ్రామ పురోగతి ప్రగతి సారధి గా సఫాయి కార్మికులు సేవలు అభినందనీయంప్లాస్టిక్ రహిత సమాజం మానవాళికి ఆహ్లాదకరం.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో, భాగంగా రాయపోల్ మండలం చిన్న మాసన్ పల్లి గ్రామంలో, గ్రామపంచాయతీ కి సంబంధించిన సఫాయి కార్మికులను గ్రామ సర్పంచ్ రేకుల నరసింహారెడ్డి,మరియు కార్యవర్గం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలనలో అతి ప్రధానమైన అంశం సఫాయి కార్మికులని వారి సేవలు మరువలేనివని పచ్చదనం బాగుండాలన్న పరిసరాలు బాగుండాలన్న పర్యవేక్షణ దిశలో ముందుగా,వ్యవహరించే గొప్ప పాత్రధారులు సఫాయి కార్మికులు అని ఈ సందర్భంగా ఆయన వారి సేవలను గుర్తుచేస్తూ సభాపక్షంగా శాలువా కప్పి సన్మానించడం జరిగింది, అలాగే ప్రజా సేవలో ముందుండేటువంటి వీరు దేశ వ్యాప్తంగా కూడా సఫాయి కార్మికులు దేశానికి పురోగతిని పెంపొందించే గొప్ప మనసును కలిగి ఉండటం అలాగే సమాజ సేవ లక్ష్యంగా తమ జీవితాలను కూడా ఊరి బాగోకుల కోసం నిరంతరం శ్రమిస్తూ మానవాళికి మార్గదర్శకంగా నిలవడం చాలా గొప్ప విషయమని వారి అండదండలు తోటి ప్రతి గ్రామం కూడా ప్రగతి పథంలో ముందుకు వెళుతుందని ప్రతి ఒక్కరు కూడా వారిని గౌరవించాలని కోరడం జరిగింది ,అలాగే కాలుష్యం నివారణం మరియు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు,చిన్న మాసన్ పల్లి గ్రామాన్ని మండల స్థాయిలో గుర్తుండే విధంగా తీర్చిదిద్దడానికి తన వంతు సహాకారం చేస్తానని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ప్రణాళిక తమ ఆలోచనలను ,సలహాలను ఇవ్వాలని ప్రతి గ్రామ సభ ను కూడా తమదైన శైలిలో అందరం కలిసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుప్రజ మరియు ఉప సర్పంచ్ సుక్కభారతమ్మ వార్డ్ మెంబర్లూ పలువురు స్థానికులు పాల్గొనడం జరిగింది .

# ఆరోగ్య పరిరక్షకులే పారిశుధ్య కార్మికులు





**పరిశుద్ధ కార్మికులను సత్కరించిన గ్రామ సర్పంచ్ పంజా స్వామి.**

**.గ్రామానికి వెన్నుముక లాంటి వారు పారిశుద్ధ్య కార్మికులు.**

**. క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్.**

దుబ్బాక ఇన్చార్జ్ 15 ( నిజంచెపుతాం ) దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో,తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణ 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా, గ్రామ సర్పంచ్ పంజా స్వామి ,గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు శాలువాతో సన్మానం చేశారు.అనంతరం, సర్పంచ్ మాట్లాడుతూ,చెత్తసేకరణ చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులే మన ఆరోగ్య ప్రధాన పరిరక్షులు అని అన్నారు.ప్రజలు చెత్తను రోడ్లపై, మురుగు కాలువల్లో పడవేయకుండా తడిచెత్త, పొడిచెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించి సహకరించాలని కోరారు.పారిశుధ్య కార్మికులను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు.వ్యాధులు రాకుండా పరిసర ప్రాంతాలను గ్రామాన్నిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వారికి నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఇందులో భాగంగా క్రీడాకారులను అభినందిస్తూ, క్రీడలో మానసిక ఉల్లాసానికి ఎంతో ద్రోహత పడతాయని, శారీరక ధృఢత్వం, మంచి ఆరోగ్యం మంచి ఆలోచనలు మెరుగవుతాయని, తెలియజేయడం జరిగింది. క్రీడాకారులకు, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ పంజా స్వామి, పరిశుద్ధ కార్మికులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

**గ్రామస్తుల డిమాండ్...**

మాడ్గుల మార్చి 15 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని కొలుకులపల్లి వెళ్లే దారిలో సర్వే నెంబర్ 168 లో సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన కొత్త చెరువులోని కొంత భూమిని అలుగు కింది పొలాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని గ్రామస్తులు ఆదివారం ఫ్లెక్సీలు పట్టుకొని కొత్తచెరువు కబ్జాను ఆపండి పర్యావరణాన్ని కాపాడండి అని స్లొగన్స్ ఇస్తూ ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చెరువు నిర్మాణ సమయంలో చెరువులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించి చెరువు నిర్మాణం చేపట్టినట్టు గ్రామస్తులు తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయాంలో రైతుల భూములకు రక్షణ కల్పించే విధంగా ధరణి వెబ్ సైట్ ఏర్పాటుచేసి రైతుల భూములను కాపాడుతుంటే అందులోని లోపాలను కొంతమంది బడా రైతులు ఆసరాగా చేసుకొని ధరణిలో అక్రమంగా చెరువులో కోల్పోయిన భూములను మరల నమోదు చేయించుకున్నట్టు గ్రామస్తులు ఆరోపించారు.ఈ విషయంపై సంబంధిత అధికారులకు గ్రామస్తులు పలుమార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని వారు వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత ఇరిగేషన్ అధికారులు చెరువు భూమి అక్రమానకు గురికాకుండా కాపాడి అక్రమంగా చెరువు భూమిని కాజేయాలని ప్రయత్నిస్తున్న వారిపై ఇరిగేషన్ చట్ట ప్రకారం సెక్షన్ 49,326(బి),303(2),3పిడిపిపి ఏ కింద చెరువు కబ్జాదారులను శిక్షించి ఇరిగేషన్ చట్టంలోని సెక్షన్ 51 ప్రకారం చెరువు ప్రాంతాన్ని పూర్వస్థితిలోకి కబ్జాదారులచే చేయించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట చంద్రయ్య, బన్నే యాదయ్య, ఉడుతల సత్తయ్య, గుడి తండా సాగర్, అడవి రాములు, పల్లేటి నరసింహ, తోట పాపయ్య, రోడ్డ మల్లయ్య, పల్లేటి యాదయ్య, పులి కంటి శ్రీరాములు, పల్లెటి రాములు, పల్లేటి జంగయ్య, పులి కంటి యాదయ్య తోట శ్రీకాంత్, తోట శివ,పల్లేటి శ్రీశైలం, తోట జంగయ్య, తెలంగాణ బ్లాక్ వాయిస్ చైర్మన్ శ్రీధర్ గోవింద్ వీరితో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి : ప్రభుత్వ విప్.



తుర్కపల్లి, మార్చి 15(నిజం చెపుతాం) :గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు చిన్నచిన్న వ్యాధులకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు తుర్కపల్లిలో ఆధునిక వైద్య సదుపాయాలతో హాస్పిటల్ ఏర్పాటు కావడం ఆనందదాయకమని అన్నారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతగా ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం వై చ రంగాన్ని బలోపేతం చేయడానికి పలు చర్యలు చేపడుతుందని అన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీ ఎన్నిక



మాడ్గుల మార్చి 15 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఆర్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ గ్రామ కమిటీని మండల కమిటీ అధ్యక్షుడు ఏర్పుల స్వామి బిక్కయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవ ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా సీత ప్రశాంత్, ఉపాధ్యక్షులు తోలు యాదయ్య, ప్రధాన కార్యదర్శి మోగిళ్ల వెంకటయ్య, కోశాధికారి పందుల లింగం, సలహాదారుడు ఏర్పుల మైసయ్య, సోషల్ మీడియా కన్వీనర్ తోలు నాగేష్, వీరితోపాటు మరికొంతమంది కమిటీ సభ్యులను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కళ్ళు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ తోలు రవీందర్, తోలు తిరుపతయ్య, సుధాకర్,సైదులు, ముత్తయ్య,బిక్కయ్య,కృష్ణ, యాదయ్య, భీమయ్య, రామచంద్రి, మల్లికార్జున్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పూర్తిగా విఫలమైంది





**పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ దుస్థితి -- కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం బయటపడింది**

**మారబోయిన రవి యాదవ్.**

శేరిలింగంపల్లి, మార్చి 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారబోయిన రవి యాదవ్ సందర్శించారు. ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను కేసీఆర్ ప్రభుత్వంలో పేద ప్రజల చిన్నా-పెద్ద కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ప్రత్యేకంగా నిర్మించింది. అయితే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ హాల్ పరిస్థితి పూర్తిగా దయనీయంగా మారింది. హాల్‌లో ఎక్కడ చూసినా నిర్లక్ష్యం కనిపిస్తోంది: లైట్లు, బోర్డులు మాయం, ఫ్యాన్లు పాడై పనిచేయని స్థితి, స్విచ్‌బోర్డులు కనిపించకుండా పోవడం, సీలింగ్ పూర్తిగా ధ్వంసమైన పరిస్థితి, మొత్తం హాల్ మురికి కూపంగా మారడం, బాత్రూమ్స్ నుంచి దుర్వాసన రావడం, హాల్‌లో ఒక్క చోటైనా సరిగా ఉండే పరిస్థితి లేదు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ --- "పేదల కోసం కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన ఈ హాల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. స్థానిక ఎమ్మెల్యే మరియు జీహెచ్ఎంసీ అధికారులు ప్రజల సమస్యలతో ఆటలాడుతున్నారు. పెళ్లిళ్ల సీజన్ జరుగుతున్న ఈ సమయంలో ప్రజలు ఒక ప్రశ్న అడుగుతున్నారు --- ఈ హాల్ ఉపయోగించుకోలేకపోతే తమ కార్యక్రమాలు ఎక్కడ నిర్వహించాలి?" అని ప్రశ్నించారు. ఈ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌ను తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ కార్యాలయం మరియు మ్మెల్యే కార్యాలయం భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తాం అని రవి యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ ముదిరాజ్, గడ్డం శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రాజు గౌడ్, సాయి నందన్ ముదిరాజ్, రాంబాబు,శివాజీ, శ్రీకాంత్ యాదవ్, ఏలు మల్లయ్య , మల్లేష్, గోపి, తదితరాలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ పార్టీ లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు



శేరిలింగంపల్లి, మార్చి 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - కొండాపూర్ డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లాఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ లో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల కొండాపూర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ అల్లా ఉద్దీన్ పటేల్ ఆధ్వర్యంలో మార్తాండ నగర్ లో శనివారం రోజు ఇఫ్తార్ పార్టీ ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి స్థానిక నాయకులతో పాటు కూకట్ పల్లి ఎమ్మెల్యే కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా, బొబ్బ నవత రెడ్డి, సీనియర్ నాయకులు అదర్స్ రెడ్డి, కలిదిండి రోజా, రవి యాదవ్, మిద్దెల మల్లారెడ్డి, వాలా హరీష్ రావు, రవీందర్ యాదవ్, పొట్ట నరేందర్ యాదవ్, మమత, రామక్రిష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి, మాజిద్, సంతోష్ నాయుడు, శ్రీకాంత్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా పంపనీలో మండల నాయకులను విస్మరించడం - ముస్లిం మైనార్టీ ప్రజల్లో తీవ్ర సంతృప్తి



శేర్లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ ఆదివారం మార్చ్ 15 ( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు మరియు మండలాల ముస్లిం మైనార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం తరఫున ఇవ్వబడుతున్న రంజాన్ తోఫా మండల నాయకుల చేతులమీదుగా సరైన పర్యవేక్షణలో పారదర్శకంగా పంపిణీ చేయకుండా నేరుగా మస్జిద్ పెద్దలకు అప్పజెప్పడం వల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు అలాగే మండల నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెంబర్ మొహమ్మద్ బషీరుద్దీన్ తెలిపారు

ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ

. మండల మైనార్టీ నాయకులకు సరైన స్పందన లభించడం లేదు

. కొంతమంది అదృష్టవంతులకు మాత్రమే రంజాన్ తోఫాలు చేరాయి. చాలామంది నిరుపేద ముస్లిం కుటుంబాలు మహిళలు పిల్లలకు ఏమి రాలేదు అని అన్నారు నిరుపేదలు ఇప్పటికే తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రంజాన్ పవిత్ర మాసంలో ఇలాంటి అసమానతలు ఏర్పడడం మానసిక బాధ కలిగిస్తుంది అని బషీరుద్దీన్ పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా తో పాటు ఉపవాసాలు చేస్తున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు జీవో నెంబర్ 26 ద్వారా ఆదేశాలు జారీ చేసిందని పేర్కొన్నారు మేము ఎవరిని వ్యతిరేకించడం లేదు, నిరుపేద ప్రజలకు న్యాయం జరగాలని ప్రజల హృదయాలు గెలవాలని కోరుతున్నాము హై కమాండ్ జిల్లా అధికారులు మైనార్టీ సంక్షేమ శాఖ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాము ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ కుటుంబాలకు అందించే తోఫా, ఇఫ్తార్ విందులను కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల తర్వాత మైనార్టీలను గుర్తుపెట్టుకొని ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు

# పారిశుద్ధ్య కార్మికులకు సానిటేషన్ కిట్టు అందజేత.

తుర్కపల్లి, మార్చి 15 (నిజం చెపుతాం) :తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికల్లో భాగంగా ఆదివారం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులకు సానిటేషన్ కిట్లను అందజేశారు. అనంతరం హెల్త్ చెకప్ చేయించి పారిశుధ్య కార్మికులకు పాదాభివందనం చేసి సబ్బులను కొబ్బరి నూనె డబ్బాను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దానబోయిన నవీన్, నాయకుడు దానబోయిన పోచయ్య, ఏఎన్ఎం భాగ్య ,వివో ఏ ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, కరోబార్ స్వామి గౌడ్ ,పాల్గొన్నారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్.

తుర్కపల్లి , మార్చి 15(నిజం చెపుతాం) :తుర్కపల్లి మండల కేంద్రంలో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు రంజాన్ తోపాకిట్లను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసము శాంతి, సౌభ్రాతత్వము, సేవా భావానికి ప్రతీక అని అన్నారు. పేద కుటుంబాలకు ఉపవాస దినాల్లో ఉపయోగపడే విధంగా ప్రభుత్వము, నాయకులు ఇలాంటి సహాయ సహకారాలు చేపట్టడం ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి వర్గం ప్రజలు సంతోషంగా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని అన్నారు. ముస్లిం సోదరులు ఉపవాసాలు విజయవంతంగా పూర్తి చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరుతూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు



ధనావత్ శంకర్ నాయక్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి సర్పంచులు సోముల వెంకటేశం భూక్య రాజారాం నాయక్ నాయకులు, ఏలగల రాజయ్య, బొరెడ్డి హనుమంత రెడ్డి, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ం

# ఖాద్రియ మజీద్- ఈద్గా ఎ ఖాద్రియ భూమి చదును అభివృద్ధి

### భూమి చదును చేయించిన డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి

డిండి మార్చి 15, నిజంచెపుతాం:డిండి మండల కేంద్రంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో నేడు రంజాన్ మాసం పురస్కరించుకొని స్థానిక ఖాద్రీయ మజీద్ మరియు స్మశాన వాటిక ఈద్గా నందు పరిశుభ్రత ఉంచుట కొరకు గ్రామీణ అభివృద్ధి భాగంగా భూమి చదును చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో డిండి గ్రామ సర్పంచ్ నల్లగంతుల రవి ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ ఖాద్రియా మజీద్ మాజీ ఇమామ్ అబ్దుల్ రెహమాన్, మైనార్టీ మాజీ అధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ స్థానిక ముస్లిం సభ్యులు మహమ్మద్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు






# శ్రీ నాగదేవత విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి





సంస్థాన్ నారాయణపురం,మార్చి15,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మార్కండేయ దేవస్థానం లో చిలుకూరి అంజయ్య వారి కుమారులు చిలుకూరి శ్రీనివాస్,చిలుకూరి రాజు కుటుంబ సభ్యులు శ్రీ నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి.ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు సింగం బిక్షపతి, కట్లవలజ భాన్కరాచారి, న భావత్ రఘునాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలివేరు పాలా అంజయ్య,మరగోని శంకర్ గౌడ్,కర్నాటి నవీన్,సూరపల్లి భాను,యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పల నాగరాజు,బొడుగు శ్రావణ్,కొండా నవీన్ గౌడ్, పల్లె ఆనంద్ గౌడ్,ఉప్పల చిన్న లింగస్వామీ,బానోతు కిరణ్ నాయక్,బిజెపి నాయకులు సంగిశెట్టి నరేష్,సామాజిక నాయకులు వినుకొండ నర్సింహ,మార్కండేయ దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు.

# మోడరన్ స్పేస్ అవగాహన -స్కాలర్ షిప్ ఎంపిక కార్యక్రమానికి విశేష స్పందన





ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్.. జిల్లా బ్యూరో... మార్చి 15..నిజం చెపుతాం న్యూస్..మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన డాక్టర్ చుక్కారామయ్య స్పేస్ స్కాలర్ షిప్ ఎంపిక -అవగాహన కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు కలిసి 945 మంది హాజరయ్యారు.ఈ సందర్భంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఐఐటీ లెజెండ్,డాక్టర్ చుక్కా రామయ్య ఆధ్వర్యంలో నడుస్తున్న స్పేస్ ప్రోగ్రాంకి ప్రారంభం నుండి మోడరన్ విద్యాసంస్థలు భాగస్వామి అనే విషయాన్ని పేరెంట్స్ కి గుర్తు చేసారు. స్పేస్ ప్రోగ్రాంలో సైన్స్,మ్యాథ్స్ కి సంబందించిన బేసిక్స్ ను కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కి అనుసంధానం చేస్తూ బోధించడం జరుగుతుందన్నారు.స్పేస్ ప్రోగ్రామ్ లో ఇంటిగ్రేటెడ్ కామన్ కోర్స్ విధానం అమలవుతుందన్నారు. తమ విద్యా సంస్థలు కార్పోరేట్ స్థాయి ఫలితాలు సాధిస్తున్నాయని, ఫీజులలో మాత్రం కో- ఆపరేట్ విధానం అవలంబిస్తున్నామని రావు వ్యాఖ్యానించారు.తమది బడ్జెట్ విద్యాసంస్థలు అని రావు స్పష్టం చేసారు. అనంతరం హైస్కూల్ హెడ్మాస్టర్ ముత్యాల చిట్టిబాబు మాట్లాడుతూ.... స్టేట్ సిలబస్ ని, స్పేస్ ప్రోగ్రామ్ ని పటిష్టంగా బోధించడానికి ప్రత్యేక వార్షిక ప్రణాళిక రూపొందించమన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ప్రిన్సిపాల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ... పిల్లలకు ఉన్నత భవిష్యత్తు అందజేయాలనే తపనతో తల్లిదండ్రులు ఈ సమావేశానికి హాజరుకావటం సంతోషదాయకమన్నారు. నేటి నిర్ణయం రేపటి భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. కార్యక్రమంలో మోడరన్ స్టాఫ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలి..

### ఎంపీ చామలకి వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:మార్చి15(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి



భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టుల ఇండ్ల సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను ఖచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ గృహ పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత కల్పించాలని అని అడిగిన విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జర్నలిస్టులకు ప్రజా పాలన ప్రభుత్వం మీకు పూర్తిగా అండగా ఉంటుందని అన్నారు.

# అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్ ల పై కేసు నమోదు

వేములవాడ మార్చి 15 ( నిజం చెపుతాం )వేములవాడ రూరల్ మండలానికి చెందిన పాత కొడుముంజ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు. వివరాలలోకి వెళితే పాత కోడి ముంజ గ్రామము నుండి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా



అక్రమంగా అట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు టూ02ఖూ7028 డ్రైవర్ వడ్డె కృష్ణ, ఓనర్ చంద్రంపేట రమేష్, టూ02ఖజ3653 డ్రైవర్ లకావత్ సాయి కుమార్, ఓనర్ లక్ష్మా రెడ్డి ల పై కేసు నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోకుండా మట్టి గాని ఇసుక గాని అక్రమంగా తరలించినట్టయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# గ్రామ పంచాయతీ సిబ్బందికి బీమా బాండ్లు అందజేసిన సర్పంచ్ బీరప్ప

ఆత్మకూర్(ఎం) మార్చ్ 15(నిజం చెపుతాం) ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం ఉప్పలపహాడ్ గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సంక్షేమం కోసం గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప బీమా బాండ్లు అందజేయడం జరిగింది.అలాగే గ్రామ అభివృద్ధి లో విశేష సేవలు అందిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాలతో సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వార్డ్ సభ్యులు చిన్నం శ్రీనివాస్ తీగల స్వప్న రాంపక నర్సింహా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ పట్టణ అభివృద్ధిలో కులమతాలకు అతీతంగా సేవలు అందిస్తాం



వేములవాడ మార్చి 15 ( నిజం చెపుతాం ) ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ అయ్యోరు పల్లి సమీపంలో ఆదివారం శివాజీ భవన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరై భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సామాజిక సేవా దృక్పథంతో రాజన్న భక్తులకు నిత్యాన్నదానం ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో ఆరే క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో శివాజీ భవన్ ను ఏర్పాటు చేసుకోవడం సంతోషకరం అని అన్నారు. భవనానికి మా వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.

సుమారు 54 కులాలను గుర్తించి ప్రతి కుల సంఘ భవనానికి 5 లక్షల వరకు వెచ్చించి కులాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని అన్నారు. కులమతాలకు అతీతంగా పట్టణం లో అభివృద్ధి జరగాలన్నదే మా లక్ష్యమని తెలిపారు. ఆరే క్షత్రియ కులస్తులు కమిటీ ఏర్పాటు చేసి వీలైనంత త్వరగా శివాజీ భవన్ ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు..

# యాదగిరిగుట్టలో వైభవంగా ఏకాదశి లక్ష పుష్పార్చన






యాదగిరిగుట్ట,మార్చి15(నిజంచెపుతాం) ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆదివారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో లక్ష్మీ నరసింహస్వామికి లక్ష పుష్పార్చన పూజలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ప్రధాన ఆలయంలోని ముఖ మండపంలో నయనమనోహరంగా అలంకరించిన ఉత్సవ మూర్తులకు వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ సహస్రనామాలతో లక్ష పుష్పార్చన వైభవంగా జరిగింది.పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్త విధానంలో వివిధ రకాల సుగంధ పుష్పాలతో స్వామివారికి లక్ష పుష్పార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు లక్ష పుష్పార్చన పూజ విశిష్టతను భక్తులకు వివరించారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలు పొందారు.

# రాయితీ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం..

### అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎండి సిరాజుద్దీన్

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చ్ 15 (నిజం చెపుతాం)జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు స్వయం ఉపాధి పని పొందేందుకు ఎస్సీ కార్యచరణ ప్రణాళిక 2025 -26 కింద రాయితీ రుణాలకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీఎస్ సి ఎస్ సి డీ శ్రీ. ఎండి. సిరాజుద్దీన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హత గల షెడ్యూల్ కులాల యువత ఈ నెల 17 నుంచి 24వ తేదీ వరకు ఆధార్ రేషన్ కార్డ్ కులం ఆదాయం విద్యార్హత ధ్రువ పత్రాలతో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.



వ్యవసాయేతర పథకాలకు 21 ఏళ్ల నుంచి 50 ఏళ్లలోపు వారు వ్యవసాయ పథకాలకు 21 ఏళ్ల నుండి 60 ఏళ్లలోపు శిక్షణ పథకాలకు 18 ఏళ్ల నుంచి 45 ఏళ్ల లోపు వారు అర్హులు అన్నారు. సంవత్సరా ఆదాయం గ్రామీణులకు రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారికి రూ.2 లక్షలు మించరాదని ఐదేళ్లలో ఎస్సీ కార్పొరేషన్ నుంచి లబ్ధి పొందిన కుటుంబాలు అనర్హులని ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు పత్రాలను ఎస్సీ కార్పొరేషన్ వనపర్తి కార్యాలయంలో అందజేయాలని సూచించారు మరిన్ని వివరాల కోసం వెబ్సైట్లో గాని కార్యాలయంలో గాని సంప్రదించాలన్నారు.

## ప్రజా ఐక్యత గీతం

పర్వత శిఖరములపై పలికిన కవితా నాదమది
పృథ్వీ గర్భమంతట పరిమళించి విరజిల్లె;
భాషల గోడలన్నియు భగ్నమగునని బోధించి
భావాల సేతువై మానవ హృదయములను
కలిపె.

కులమత భేదముల కలుషిత చీకటిలో
కరుణా కాంతిరేఖలై కవిత వెలుగె;
విభేద వలయముల విరిచి సమత్వ మార్గమున
సామరస్య సుగంధమై సమాజమున పరచె.

పేదవాని నిశ్వాసము, ధనవాని గర్వగీతము
ఒకే రాగమై కలిసిన క్షణమున
సమానత్వ సత్యమై సమాజ గర్భమందు
స్నేహ స్వరమై సర్వలోకమున మార్మోగె.

సరిహద్దు రేఖలతో భూమిని చీల్చిన
చేతులకన్నా
స్నేహసూత్రమే శాశ్వతమని కాలమే చెప్పుంది;
మనసుల నదులన్నియు ఒకే సముద్రమై చేరగా
మానవత్వమే జగతికి మహాసంగీతమవుతుంది.

కావున కవిత కేవలం పదాల
అలంకారముకాదు---
ప్రజల హృదయాలను కలిపే పవిత్ర జ్యోతి
అది;
ప్రపంచ కవితా స్వరమై మార్మోగిన వేళ
ప్రజల ఐక్యత రాగమే భూమికి శాశ్వత
గీతమవుతుంది.

**రచన: మంజుల పత్తిపాటి**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**



## జనగణన-- 2027 అత్యంత
# పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)జనగణన--2027 ప్రక్రియలో భాగంగా మొదటి దశగా హౌస్ లిస్టింగ్ మరియు హౌస్ సెన్సస్ నిర్వహణకు సంబంధించి జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు మార్చి 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం కొనసాగనుంది.
ఆదివారం వనపర్తి కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మొదలైన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి హాజరై జిల్లా చార్జ్ స్థాయి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.
కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో దాదాపు 15 ఏళ్ళ తర్వాత నిర్వహించ తలపెట్టిన జనగణన-2027 ప్రక్రియ అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. ఈ ప్రక్రియ ఆధారంగా దేశంలో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని, నియోజకవర్గాల పునర్విభజన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందువల్ల అధికారులు ఎలాంటి పొరపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఇంటిని ఖచ్చితంగా గుర్తించి గృహాల వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని చెప్పారు.జన గణన కోసం బ్లాక్ లను గుర్తించడం, ఎన్యూమరేటర్ లను అపాయింట్ చేయడం జిల్లా చార్జ్



అధికారుల బాధ్యత అన్నారు. శిక్షణ మాన్యువల్‌ను పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యుమరేటర్లకు శిక్షణ ఇవ్వడానికి ముందు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జనగణన ప్రక్రియలో ప్రతి వివరాన్ని కచ్చితంగా నమోదు చేయడం ద్వారా దేశ అభివృద్ధికి ఇది కీలకంగా మారుతుందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలన చేసిన తర్వాతే బ్లాక్ లిస్టింగ్ చేయాలని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేయడానికి వీలు లేదని చెప్పారు.సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సిపిఓ హరికృష్ణ, డీఈవో అబ్దుల్ ఘని, డిఐఈఓ అంజయ్య, డి ఎఫ్ ఓ లక్ష్మప్ప, డీఎస్ఓ శ్రీనివాసులు , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)తెల్కపల్లి మండలం లక్నరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు ,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

తెల్కపల్లి మండలం లక్నరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారుల ఇంటికి వెళ్లి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు ,స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

## మూడు సీజన్లు రైతు భరోసా ఎగ్గొట్టిన రేవంత్ సర్కార్...





### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం తన స్వగృహంలో పలు సమస్యలపై పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.
నిరంజన్ రెడ్డి నియోజకవర్గంలోని పలు సమస్యలను ముఖ్యమంత్రి కి లేఖ ద్వారా వివరించారు.అధికారులు ప్రశ్నించే ప్రజల పక్షాన నిలబడాలికానీ రాజకీయ నాయకుల కొమ్ముకాయకూడదు.9వేల కోట్ల రూపాయలు సిద్ధంగా ఉన్నాయని మూడు సీజన్లు రైతు భరోసా రేవంత్ ఎగ్గొట్టారు.మోసం చేయడానికి ప్రమాణాలు చేసిన మొదటి ముఖ్యమంత్రి.సి.ఎం.ప్రకటనలు హాస్యాస్పదంగా ఉన్నాయి.రైతులు రైతు భరోసాపై ఆశలు వదులుకున్నారు.ప్రశ్నించే ప్రజలను అధికారులు అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధం,సంక్షేమ పథకాలు అమలు కానప్పుడు ప్రజలు తిరగబడుతారు ఆది వారి హక్కు.ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడాన్ని ఖడిస్తున్నాం.సకాలములో కరెంట్,యూరియా సరఫరా చేయలేకపోవడం వల్ల పంటలు ఎండిపోతున్నాయి ఇది ప్రభుత్వ అసమర్థత.సోషల్ మీడియాలో ప్రభుత్వ అసమర్థతను పెడితే వాళ్లపై కేసులు పెట్టడం ఖండిస్తున్నాం.శ్రీధర్ రెడ్డి హత్యకేసు తేల్చకపోవడం ప్రభుత్వ అసమర్థత.రెండున్నర ఏండ్లు గడిచిన ఇప్పటికీ శ్రీధర్ రెడ్డి హత్య కేసు తేల్చకుండా అధికార పార్టీకి తొత్తులుగా మారడం సహించరానిది.
వారం రోజుల్లో శ్రీధర్ రెడ్డి హత్యకేసు తెలచకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమంచేపడతామని పోలీస్ అధికారులను హెచ్చరించారు.మున్సిపల్ పాలనలో విఫలం.పట్టణ చుట్టుపక్కల చెత్తతో నిండిపోయి దుర్గంధం వెదజల్లుతుంది అని రోడ్ల విస్తరణ పూర్తి చేయలేకపోవడం ,అన్ని వసతులతో ఏర్పాటు చేసిన టౌన్ హాల్ ను ప్రారంభించకపోవడం అధికారుల ,పాలకుల అసమర్ధతకు నిదర్శనం.టిరోడ్ల విస్తరణ చేపట్టిన కొన్ని చోట్ల ఆక్రమణలు జరుగుతున్నాయి.సాగునీటి ప్రాజెక్టుల సాధనలో ప్రభుత్వం విఫలం.రామన్న గట్టు రిజర్వాయర్ శంకుస్థాపన చేసి మొదలు పెట్టిన ఆ ప్రాజెక్టును పట్టించుకోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం.డి 5, డి 8 కాలువలు ఆధునీకరించడం ద్వారా సాగు నీళ్లు పెంచే అవకాశం ఉన్న సాగునీటి మీద ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.
ఇరిగేషన్ చీఫ్ అందుబాటులో లేకపోవడం ద్వారా సాగు నీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది.జిల్లా మంత్రులకు లక్ష్యసాధింపు చర్యలకు పాల్పడడం తప్పా.....ప్రజల సంక్షేమం పట్టదు.7టి.ఎం.సి ల సామర్థ్యం ఉన్న ఎదుల రిజర్వాయర్ రెండేండ్లలో పూర్తి చేశాం.నేటి మంత్రులు 2టి.ఎం.సి ల సామర్థ్యం ఉన్న రామన్న గట్టు రిజర్వాయర్ పూర్తి చేయలేకపోవడం మంత్రుల అసమర్థత.మెడికల్ కాలేజ్ ప్రాంగణములో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం ఆపాలి.యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణానికి మేము వ్యతిరేకం కాదు కానీ మెడికల్ కళాశాల ఆవరణలో కాకుండా వేరే చోట స్థలం కేటాయించి నిర్మాణం చేపట్టాలని డిమాండ్. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, ఎద్దుల కరుణ శ్రీ, లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘన సన్మానించిన గ్రామ సర్పంచ్ మరిజే అనిత నరసింహారావు

వేలేరు మార్చి 15(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99వ రోజుల్లో భాగంగా గ్రామ పంచాయతీ సిబ్బందిని ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, శుభ్రత నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో నిరంతరం సేవలందిస్తున్న సిబ్బందికి గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో వారి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ సిబ్బందిని శాలువాలు కప్పి, స్మారక చిహ్నాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుడికందుల ప్రశాంత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి, వార్డ్ సభ్యులు ఎడ్ల అశ్విని, ఒద్దుల శ్రీకాంత్, జేరుపోతుల జగన్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీకి జై కొట్టిన పోలికేపహాడ్ సర్పంచ్





### కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న పోలికేపహాడ్ ఇండిపెండెంట్ సర్పంచ్, ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు

### కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 15 (నిజం చెపుతాం)గోపాల్పేట మండలం పోలికేపహాడ్ గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచ్ బగారయ్య , ఉప సర్పంచ్ జపన్న ,వార్డు మెంబర్లు, గ్రామానికి చెందిన 60 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి పోలికేపహాడ్ గ్రామ వద్ద ఏర్పాటు చేసిన చేరిక కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పోలికేపహాడ్ సర్పంచ్ మాట్లాడుతూ పోలికేపహాడ్ గ్రామ అభివృద్ధికై, నేడు ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ లబ్ది చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులమై, ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి, నేడు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బంగారయ్య ఉపసర్పంచ్ జంపన్నతో పాటు గోపాల్ పేట మండల ఇంచార్జ్ సత్యశీలా రెడ్డి వార్డు మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సిబ్బంది సన్మానించిన గ్రామ సర్పంచ్

వేలేరు మార్చి 15(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రగతి పాలన -ప్రజా పాలన (99) రోజుల ప్రజాపాలనలో భాగంగా గొల్ల కృష్ణ పల్లి గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ గ్రామ సిబ్బంది రోజు విధి నిర్వహణలో గ్రామ సిబ్బంది వారి యొక్క శ్రమను గుర్తించి రోజు పనులలో భాగంగా రోడ్ల శుభ్రత, డ్రైనేజీ పరిశుభ్రత,వీధిలైట్లను ఏర్పాటు చేయడం త్రాగునీరు వాటర్ ట్యాంకులను శుభ్రపరచి సురక్షితంగా ఉంచి ప్రజలకు త్రాగునీరు అందించడం నిరంతరం అభివృద్ధి పనులలో వారి యొక్క కష్టాన్ని గుర్తించి గ్రామ సిబ్బంది అందర్నీ అభినందించి మాట్లాడారు. అనంతరం శాలలతో గ్రామ సిబ్బందిని




సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బత్తుల శ్రీనివాస్, ఉప సర్పంచ్ జుర్రు అఖిల, గ్రామ కార్యదర్శి ఉమకేశ్వర్, వార్డు సభ్యులు మిడిదొడ్డి అరుణ పాల్గొన్నారు.

## ప్రజా పాలన-ప్రగతి పాలనలో గ్రామ సిబ్బందికి సన్మానం

వేలేరు మార్చి 15(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక (99) రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు వేలేరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ సిబ్బందిని సన్మానించిన బిల్లా యాదగిరి వేలేరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మరియు సర్పంచ్ వేలేరు మేజర్ గ్రామపంచాయతీ గ ,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో సిబ్బంది పాత్ర చాలా ముఖ్యమైనదని ఉదయం నుండి రాత్రి వరకు చెత్త సేకరణ ,డ్రైనేజీ శుభ్రత ,నీటి సరఫరా ,మరియు ఇతర పనులలో నిరంతరం శ్రమించే సిబ్బందిని ఈ సందర్భంగా సిబ్బందిని అభినందించి వారిని సన్మానించిన సర్పంచ్ గారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ శ్రీకర్ , జిపి కార్యదర్శి రవికుమార్ , వార్డు సభ్యులు సంధ్య, సురేష్, సునీల్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డ పెళ్లి కి సర్పంచ్ కానుకగా 5116/- రూపాయలు అందించిన పీచర సర్పంచ్ మరిజే అనిత నరసింహారావు

వేలేరు మార్చి 15(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా ఈరోజు వేలేరు మండలలోని పీచర గ్రామానికి చెందిన గొల్లెన స్వామి రాధ ఏకైక పుత్రిక సమీరా- బన్నీ వివాహం పీచర లో నిర్వహించగా గ్రామ సర్పంచ్ మరిజే అనిత-- నర్సింహరావు ఆదేశాల మేరకు గ్రామ ఉప సర్పంచ్ గుడికందుల ప్రశాంత్, 8వ వార్డు సభ్యులు గుడికందుల రాకేష్,సమ్మక్క సారక్క దేవస్థానం చైర్మన్ గొల్లెన రమేష్, బిఆర్ఎస్ నాయకులు అవునూరి శ్యామ్, ఏలూరీ కల్యాణ్ , నకిర్త రమేష్ గార్లు హజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపి సర్పంచ్ మరిజే అనిత నర్సింహారావు 5116/- రూపాయలు పెళ్ళికనుకగా ఇవ్వడం జరిగింది.



## జనాభా లెక్కలు--2027పై శిక్షణ కార్యక్రమం: డిజిటల్ విధానంలో సర్వే నిర్వహణ



### -- కలెక్టర్ స్నేహ శబరీష్

మహబూబాబాద్:జిల్లా ప్రతినిధి, మార్చి,15(నిజం న్యూస్ )ఆదివారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జనాభా లెక్కలు--2027కు సంబంధించి నిర్వహించిన శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్నేహ శబరీష్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ హాజరయ్యారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన విధంగా నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో అధికారులు పక్కాగా సర్వే నిర్వహించి జనాభా గణన చేపట్టాలని సూచించారు. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ (ఇళ్ల జాబితా) కార్యక్రమం మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. రెండవ దశలో జనాభా గణన ఫిబ్రవరి 2027లో జరుగుతుందని వెల్లడించారు.మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు మరియు భవిష్యత్ ప్రణాళికలను రూపొందించడానికి జనాభా గణాంకాలు కీలకంగా ఉంటాయని ఆమె పేర్కొన్నారు.ఈసారి జనాభా గణన దేశంలో మొదటిసారిగా డిజిటల్ విధానంలో మొబైల్ యాప్ మరియు వెబ్ పోర్టల్ ద్వారా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వివరాలను తామే నమోదు చేసుకునేలా ప్రత్యేక పోర్టల్‌ను జనాభా గణన ప్రారంభానికి ముందు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి వల్లూరి శ్రీనివాసరావు, ప్రణాళిక అధికారులు అశోక్, రామ్ దన్, జనాభా లెక్కల అధికారులు ఏ .ఆర్ . యువేందర్ బాబు, భూక్యా రవి నాయక్, మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జెడ్పీ సీఈవో పురుషోత్తం, అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# బీసీల రక్షణకు అట్రాసిటీ చట్టం కావాలి

**చిట్యాల లో కాన్షీరామ్ జయంతి వేడుకలు.**

**పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంతో గ్రామాలు ప్రజలు సుభిక్షం.**

భూపాలపల్లి, మహాదేవపూర్: మార్చి 15 (నిజం న్యూస్) రాజ్యాంగం అమలై 78 సంవత్సరాలు గడుస్తున్నా బీసీలపై అగ్రకురా వ్యక్తులు ఇంకా భౌతికంగా దాడులు చేస్తున్నారని, చిట్యాల లో ఆకుతోట కుమారస్వామి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడ్డ వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్. కుమారస్వామి ఇంటికి వెళ్లి అతని పరామర్శించి వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకోవడం జరిగింది అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ. బీసీలపై అగ్రకులాల దాడులు, ఆధిపత్యం రోజురోజుకు పెరిగిపోతున్నాయని, కుమారస్వామి పై గాడి జరిగి రెండు రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు. అతనిపై చర్యలు తీసుకొని రిమాండ్ కు తరలించకుండా ఉండటం వెనుక రాజకీయ హస్తము ఉందని రవి పటేల్ ఆరోపించారు, అలా దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోకుంటే మరిన్ని దాడులకు ప్రోత్సహిస్తున్నారా, మరిన్ని దాడులు చేసిన తర్వాత చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నించారు, బీసీల రక్షణ కొరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తరహాలో, రాష్ట్రంలో బీసీల కొరకు అట్రాసిటీ ఏర్పాటు చేయాలని అప్పుడే బీసీలపై ఎవరు దాడి చేయకుండా ఉంటారని రవి పటేల్ అభిప్రాయపదాలు. తక్షణమే దాడి చేసిన వ్యక్తిని



అరెస్టు చేసి రిమాండ్ కు తరలించకుంటే, చిట్యాల గోకులపల్లి మండలాల్లో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సాధు మల్లయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, కుమారస్వామి పై దాడి చేసిన వ్యక్తి అనేక క్రిమినల్ కేసుల్లో ఆరోపణలు ఎదుర్కోవడం జరుగుతుందని, అలాంటి వ్యక్తిపై రాజకీయ ఒత్తిళ్ల కారణంగా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, ఇలాంటి వ్యక్తులు సమాజానికి ఎంతో ఇబ్బంది కలిగిస్తారని వెంటనే ఇతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు మండల నాయకులు ఉన్నారు.

**చిట్యాల లో కాన్షీరామ్ జయంతి వేడుకలు.**

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో కాన్షిరాం 92వ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. మండల అధ్యక్షుడు యుగేందర్ ఆధ్వర్యంలో, కాన్సిరాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం అందించుటకు వారి జీవితాన్ని త్యాగం చేసిన మహర్షియుడు కాన్షిరాం అని అన్నారు, అలాంటి మహోన్నత వ్యక్తి ఆశయ సాధన కోసం బహుజనుల రాజకీయంగా ఎదుగుదలకు, వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ, అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

**పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యంతో గ్రామాలు ప్రజలు సుభిక్షం.**

చిట్యాల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షల కొరకు శిబిరాన్ని ఏర్పాటు చేసి అనంతరం వారికి సర్పంచ్ తౌటం లక్ష్మి ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ, పరిశుద్ధ కార్మికుల ఆరోగ్యంతోనే గ్రామ ప్రజలు మరియు గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, వారి ఆరోగ్య రక్షణ ఎంతో అవసరమని అన్నారు, ఈ సందర్భంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, శాలువలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ వార్డ్ మెంబర్ జట్టి కుమార్ సిబ్బంది ఉన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయుసి నిరంతరం కృషి చేస్తుంది..



**ఏఐటియుసి లో యువ కార్మికుల చేరిక సందర్భంగా మడ్డి ఎల్లా గౌడ్**

రామగుండం మార్చి 15,( నిజం న్యూస్)సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి నిరంతరం కృషి చేయడం జరుగుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జిడికె వన్ ఇంక్లైన్ కు చెందిన యువ కార్మికులు ఏఐటియుసిలో చేరిన సందర్భంగా..ఆయన వారికి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగక ముందే 1942 నుంచి కార్మికుల సమస్యల పై అనేక పోరాటాలు,సమ్మెలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఏఐటియుసి కి ఉందని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు ఏడు సార్లు జరుగుతే నాలుగు సార్లు ఏఐటియుసి గెలిచి అనేక హక్కులు సాధించిందని ఆయన పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి ని చిన్న చూపు చూస్తూ బడ్జెట్ సపోర్ట్ చేయకుండా కొత్త గనులు కేటాయించకుండా ఉన్న గనులు మూత పడేవిధంగ వ్యవహరిస్తున్నాయని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లు గా విభజించి దేశ వ్యాప్తంగా అమలు కు ఆదేశాలు జారీ చేసిందని ఆయన ఆరోపించారు. సింగరేణి లో అమలు చేయవద్దని యాజమాన్యం ను కోరడం జరిగిందని అదేవిధంగా సింగరేణి లో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 17 న గనులు, డిపార్ట్మెంట్ లలో ధర్నాలు నిర్వహించడం జరుగుతుందని,18 నుంచి 30 వరకు సేవ్ సింగరేణి పేరుతో గోలేటి నుండి, కొత్తగూడెం వరకు పోరు జాత నిర్వహించి హెడ్ ఆఫీస్ ముట్టడి జరుగుతుందని ఆయన తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో.. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.ఎ.గౌస్, నాయకులు నాయిని శంకర్,ఉప్పులేటి తిరుపతి,వినయ్ కుమార్,ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకున్న ప్రజాప్రతినిధులు.. ట్రాఫిక్ పోలీసు అధికారి





**వారి సేవకు వందనం**

రామగుండం మార్చి 15, (నిజం న్యూస్)ఆదివారం రోజున, మధ్యాహ్నం సమయంలో..రామగుండం మున్సిపల్ చౌరస్తాలో..యాక్సిడెంట్ జరిగినది.మంచిర్యాల నుండి,కరీంనగర్ వైపు వెళుతున్న యాష్ లారీ గోదావరిఖని నుండి,ఆర్టీసీ బస్టాండ్ వైపు వెళ్తున్న టూ వీలర్ వెహికల్ ని,లారీ కి,టూ వీలర్ వెనుక టైర్లకు తాకడం వలన,టూ వీలర్ మీద ఉన్న వ్యక్తి అదుపుతప్పి ఆ వ్యక్తి కుడి కాలు మీదుగా..పోవడం జరిగింది.అటుగా పోతున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆ సంఘటన దృశ్యాన్ని చూసి, హుటాహుటిన కారును ఆపి,పోలీస్ వెహికల్ లో ఎక్కించడం జరిగింది. హుటాహుటిన ట్రాఫిక్ ఎస్.ఐ గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకొని పోవడం జరిగింది.ఈ సందర్భంలో..మేయర్ మహంకాళి స్వామి, ఎమ్మెల్యే వెంబడి పోలీస్ వెహికల్ లో దగ్గరుండి ఎక్కియడం జరిగినది.ట్రాఫిక్ ఎస్ఐ జి.హరి శేఖర్ యాక్సిడెంట్ అయిన వ్యక్తిని గవర్నమెంట్ హాస్పిటల్ లో తీసుకుపోవడం జరిగింది.

## గ్రామాలు సుభిక్షంలో పారిశుద్ధ కార్మికుల కీలకపాత్ర




**రంజాన్ పండుగకు ఐదు రోజులు సెలవు కేటాయించాలి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి. ఎం హెచ్ పి ఎస్**

**నేడు పలుగులలో లక్ష్మీదేవర జాతర.**

**పశువులకు గాలి కుంట వ్యాధి నివారణ టీకాలు.**

మహాదేవపూర్, భూపాలపల్లి :మార్చ్15(నిజం న్యూస్) గ్రామాలు మరియు గ్రామాల్లోని ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి, గ్రామాల పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికుల కీలకపాత్రతోనే గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అన్నారు మహాదేవపూర్ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా, పారిశుద్ధ్య కార్మికుల కు సన్మానం మరియు పనిముట్ల కిట్లను అందించే కార్యక్రమం మహాదేవపూర్ గ్రామపంచాయతీ తోపాటు కుదురుపల్లి గ్రామ పంచాయితీ లో సర్పంచ్ సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారికి సన్మానించి కిట్లను అందించడం జరిగింది. ప్రభుత్వపరంగా తమకు అందిస్తున్న గౌరవాన్ని పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ, గ్రామాల పరిశుభ్రతకు ప్రజల ఆరోగ్యంగా ఉండుటకు తమ సాయశక్తుల కృషి చేస్తామని చెప్పారు కార్మిక సిబ్బంది. కార్మికులకు సన్మాన కార్యక్రమంలో, ఉప సర్పంచులు మరియు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

**రంజాన్ పండుగకు ఐదు రోజులు సెలవు కేటాయించాలి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి. ఎం హెచ్ పి ఎస్**

రాష్ట్రంలోని ముస్లింలకు అత్యంత పవిత్రమైన పండుగ రంజాన్ ఈదుల్ ఫితర్ ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం, ఐదు రోజులపాటు సెలవు దినాన్ని ప్రకటించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి కి కోరుతున్నట్లు ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి అమీన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు, ఎంతో పవిత్రత తో పాటు ప్రాముఖ్యం కలిగినటువంటి ఒక పెద్ద పండుగ అని, విద్యా మరియు ఉపాధి ఉద్యోగం లాంటి, వాటిలో దూర ప్రాంతాల్లో ఉంటున్న ముస్లిం మైనార్టీలకు, ఈద్-ఉల్-ఫితర్ ఒకే రోజు సెలవు కావడంతో, ఎంతో పవిత్రమైన పండుగను ఆనందంగా జరుపుకునే పరిస్థితులు లేకుండా హడావుడిగా తిరుగు ప్రయాణం చేయాల్సి వస్తుందని, రాష్ట్రంలో , దసరా సంక్రాంతి పండుగలకు వారం పది రోజుల సెలవులను ఇవ్వడంతో, పండుగ జరుపుకునే వారితో పాటు, మైనారిటీలకు కూడా ఎంతో ఆనందాన్ని కలిగింప చేస్తుందని అమిన్ పేర్కొన్నారు, మైనార్టీల మనోభావాలను గౌరవిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో గంగా జమున సంప్రదాయానికి అనుగుణంగా, మైనార్టీలకు కూడా ప్రభుత్వం గౌరవిస్తూ, తమ విన్నపాన్ని సానుకూలంగా పరిగణించి తమకు, ఐదు రోజుల సెలవు దినాలను అందిస్తు ఉత్తర్వులను జారీ చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**నేడు పలుగులలో లక్ష్మీదేవర జాతర.**

మండలంలోని పలువుల గ్రామ పంచాయతీ పరిధిలో వెలిసి ఉన్నటువంటి లక్ష్మీ దేవర బోనాల జాతర నేడు సోమవారం రోజు ఘనంగా నిర్వహించ బడునుంది. గ్రామానికి సంబంధించిన ప్రజలు మరియు ప్రజా ప్రతినిధులు ప్రముఖులు, లక్ష్మి దేవర ఆలయానికి చేరి తల్లి ఆశీస్సులు పొందాలని, అలాగే పక్క గ్రామమైనటువంటి కుంట్లం, గ్రామస్తులు కూడా తల్లి ఆశీర్వాదం కొరకు జాతరలో పాల్గొనాలని, రెండు గ్రామాల ప్రజలపై తల్లి ఆశీర్వాదం ఎల్లవేళలా కొనసాగేలా వీడుకోవాలని, అలాగే ప్రత్యేకంగా పలుగుల గ్రామపంచాయతీ, సర్పంచ్ గారి విజయలక్ష్మి శంకర్, అందరికీ ఆహ్వానిస్తూ, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయనున్నట్లు తెలిపారు.

**పశువులకు గాలి కుంట్ వ్యాధి నివారణ టీకాలు.**

మండలంలోని బొమ్మపూర్ గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వెటర్నరీ అసిస్టెంట్ వైద్య అధికారి నాగభూషణం ఆధ్వర్యంలో, ఆదివారం రోజు పశువులకు గాలి కుంటూ వ్యాధి నివారణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో గ్రామానికి సంబంధించిన ఎడ్లు ఆవులు బర్రెలు మరియు దూడలను గాలి కుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలను అందించడం జరిగింది. రైతులు పెద్ద సంఖ్యలో తమ పశువులను తీసుకొని వచ్చి టీకాను వేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా..శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**అంతర్గాశీ మండలం మురుమూరు గ్రామంలో..**

రామగుండం మార్చి14, (నిజం న్యూస్)పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలో.. శ్రీ చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణులతో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు సత్యనారాయణ,శశిధర్ శర్మ మాట్లాడుతూ,ప్రతి ఏటా..కొలిచే గ్రామ దేవత శ్రీ చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని, చెన్నకేశ్వర స్వామి ఆలయంలో..రాపోలు వంశస్థుల సహాయ సహకారాలతో శ్రీ చెన్నకేశ్వర స్వామిని పల్లకిలో ఊరేగించి,మూడు రోజులు ఈ పండుగను నిర్వహించు కోవడం జరిగిందని,భక్తులు చెన్నకేశ్వర స్వామిని వరాలు అడగడంతో.. అనేక వరాలు ఇచ్చే గ్రామ దేవత శ్రీ చెన్నకేశ్వర స్వామి అని,గ్రామ ప్రజలకు నమ్మకంతో దీనికి గ్రామంలోని భక్తులు అధిక సంఖ్యలో హాజరై కళ్యాణంలో పాల్గొనడం జరిగిందని,కొలిచే భక్తుల కోరికలను ఇచ్చే గ్రామ



దేవత చెన్నకేశ్వర స్వామి అని,భక్తులు భక్తిశ్రద్ధలతో మూడు రోజులు ఒక గొప్ప పండుగ లాగా జరుపుకోవడం జరుగుతుందని,ఈ మహోత్సవం జరగడానికి ముఖ్యులు,రాపోలు వంశస్థులు,రాపోలు వంశస్తులకు ఆచెన్న కేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,ఆ చెన్నకేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని,వేద బ్రాహ్మణులు సత్యనారాయణ శర్మ శశిధర్ శర్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో..వేద బ్రాహ్మణులు గుడి అరుణ్ శర్మ,సత్యనారాయణ శర్మ, శశిధర్ శర్మ,పనిదర్ శర్మ,జగదీష్ శర్మ, సుమంత్ శర్మ,వినోద్ శర్మ,భక్తులు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చలివేంద్రాలు ప్రారంభించిన వి.హెచ్.ఆర్ ఫౌండేషన్..

**నియోజకవర్గ పరిధిలో మూడు చోట్ల చలివేంద్రాలు ప్రారంభించిన వ్యాల్ల హరీష్ రెడ్డి**

రామగుండం మార్చి 14, (నిజం న్యూస్)గోదావరి ప్రధాన చౌరస్తాలో వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ ద్వారా, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు వాహనదారులకు దాహార్తి తీర్చేందుకు చల్లటి త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో నియోజకవర్గ పరిధిలో ఆదివారం బి పవర్ హౌస్,గోదావరిఖని ప్రధాన చౌరస్తా,అలాగే ఎనిమిదవ కాలనీలో



చలివేంద్రాలు ప్రారంభించామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తెలిపారు. బాటసారుల, వాహనదారులు వృద్ధులు చల్లని త్రాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని హరీష్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో.. బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడమల్ల శ్రీహరి,రోడ్డ సంపత్,ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కన్నూరి ధర్మేందర్, పల్లె బాపు,కాసిపేట సదానందం,వడ్లూరి శ్రీను,మార్పల్లి శ్రీను,బి ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోయిల రవి,అనిల్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ 'మోడల్ కాలనీ' ఇళ్ల కేటాయింపుపై

# వెల్లువెత్తుతున్న నిరసనలు..!

మొదటిపేజీ తరువాయి..

**అద్దె ఇంట్లో ఉండేవారికే ప్రాధాన్యత ఇచ్చామని అధికారులు చెబుతున్నా, అసలు కథ వేరేలా ఉంది. జాబితాలో పేరున్న వారిలో చాలామందికి ఇప్పటికే సొంత ప్లాట్లు, పొలాలు ఉన్నాయని, అవి వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి**




కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. 360 డిగ్రీల కోణంలో విచారణ చేశామని అధికారులు చెబుతున్న మాటలకు, విడుదలైన జాబితాకు పొంతన లేదని స్థానికులు మండిపడుతున్నారు. అద్దె ఇంట్లో ఉండేవారికే ప్రాధాన్యత ఇచ్చామని అధికారులు చెబుతున్నా, అసలు కథ వేరేలా ఉంది. జాబితాలో పేరున్న వారిలో చాలామందికి ఇప్పటికే సొంత ప్లాట్లు, పొలాలు ఉన్నాయని, అవి వారి కుటుంబ సభ్యుల పేర్ల మీద ఉన్నాయని విమర్శలు వస్తున్నాయి. పారదర్శకంగా డ్రాఫ్ట్ నిర్వహించకుండానే జాబితా ఎలా సిద్ధం చేశారనేది ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలో ఉంటూ, రూపాయి రూపాయి కూడ బెట్టుకుంటున్న నిజమైన పేదలకు మొండిచేయి ఎదురైందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### మంత్రి ఉత్తమ్ స్పందనపైనే అందరి కళ్లు..!

అర్హులకే న్యాయం జరగాలని కోరుకునే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అధికారుల ఈ నిర్లక్ష్యపు తీరుపై ఎలా స్పందిస్తారో చూడాలి. తక్షణమే శనివారం విడుదల చేసిన జాబితాను రీ-వెరిఫికేషన్ చేసి, అక్రమంగా ఇళు పొందిన వారిని తొలగించాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉడిత్యాల గ్రామంలో శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహణలో పాల్గొన్న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి



బాలానగర్ మార్చ్ 15, (నిజం చెపుతాం)బాలానగర్ మండలంలోని ఉడిత్యాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తవాలని దేవిని ప్రార్థించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ఆలయాలు కేంద్ర బిందువులుగా నిలుస్తాయని, ఇలాంటి దేవాలయాల నిర్మాణం గ్రామంలో భక్తి, ఐక్యతను మరింత పెంపొందిస్తుందని అన్నారు.

## ఆదర్శ గ్రామం అంటే.. ఆ గ్రామంలో ఏ సమస్య ఉండొద్దు.. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



రాజాపూర్ మార్చ్ 15, (నిజం చెపుతాం)ఆదర్శ గ్రామం అంటే గ్రామపంచాయతీలో ఉన్న అన్ని సమస్యలు, పూర్తయి ఉండాలని అప్పుడే ఆ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా పిలువబడుతుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. రాజాపూర్ మండలం పరిధిలోని గుండ్ల పొట్లపల్లి గ్రామంలో మత్స పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముదిరాజ్ కమ్యూనిటీ నూతన భవనాన్ని ఆదివారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తన రంగారెడ్డిగూడ గ్రామంలో ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నానని రంగారెడ్డి గూడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత డ్రైవ్ ఇకముందు కూడా కొనసాగిస్తాం..





**నగర మేయర్ మహంకాళి స్వామి**

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా..**

రామగుండం మార్చి 14, (నిజం న్యూస్)ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా.. చేపట్టిన స్వచ్ఛత డ్రైవ్ ఇక ముందు కూడా కొనసాగిస్తామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు,99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మార్చి 6 నుండి,15 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ఆఖరి రోజు ఆదివారం"సన్ డే-ఫన్ డే"థీమ్ తో గోదావరిఖని పుష్కర ఘాట్ వద్ద నిర్వహించారు.సి డి ఎం ఎ కార్యాలయం,హైదరాబాద్ నుండి విచ్చేసిన జాయింట్ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి,డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ సహా పలువురు కార్పొరేటర్లు,నగర పాలక సంస్థ అధికారులు,సిబ్బంది, మెప్మా సిబ్బంది కలసి నదిలో పేరుకుపోయిన చెత్త చెదారం తొలగించే కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ...స్వచ్ఛత కు మారుపేరుగా రామగుండంనగరాన్ని తీర్చిదిద్దడమే ధ్యేయంగా తమ పాలక వర్గం పని చేస్తుందని అన్నారు. ప్రజలందరూ..ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు.రాబోయే గోదావరి పుష్కరాలకు లక్షలాది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించడానికి రామగుండం రానున్న దృష్ట్యా తగిన ఏర్పాట్ల కొరకు ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,సర్వే చేసి డి పి ఆర్ తయారు చేసి ఆయన ఆధ్వర్యంలో.. ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు.సుమారు రూ.150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి పుష్కర ఏర్పాట్లు చేయడానికి ఎం ఎల్ ఎ కృషి చేస్తున్నారని అన్నారు.జాయింట్ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, రామగుండం నగరంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక అమలు జరుగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.గోదావరి నదీ తీరంలో ప్రతి నెలకు ఒక సారి స్పెషల్ డ్రైవ్ చేపట్టి పరిశుభ్రం చేయాలని అన్నారు.నదిలో వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పించాలని అన్నారు.మొక్కలు నాటడమే కాకుండా పెంచి పోషించాల్సిన భాధ్యత కూడా తీసుకోవాలని అన్నారు.పరిశ్రమల కాలుష్య,ఎక్కువగా ఉన్నందున పచ్చదనం పెంపు పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రామగుండం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా తమ పాలక వర్గం, అధికారులు పని చేస్తారని అన్నారు. ఆ తరువాత రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో రక్త దాన శిబిరం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రక్త దానం చేసి ప్రాణా పాయంలో ఉన్న,వ్యక్తులను కాపాడడం వలన ఒక కుటుంబానికి ఆదుకున్నట్టవుతుందని అన్నారు. అనంతరం మహిళలకు ఆటల పోటీలునిర్వహించారు.విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. అ తరువాత సప్తగిరి కాలనీ లోని ఎస్ సి సోషల్ వెల్ఫేర్ స్కూల్. బి సి వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులకు ప్లాస్టిక్ నిషేధం,తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం పై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎస్ ఇ గురు వీర,ఇ ఇ.పి వి రామన్,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆర్ ఓ ఆంజనేయులు,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్,అకౌంటెంట్లు రాజ్ కుమార్,రవి తేజ,మెప్మా టి ఎం సి మౌనిక,సి ఓ లు,ఆర్ పి లు,వార్డు అధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఏఐ సమ్మిట్‌లో నిరసన తెలిపిన నరసింహ యాదవ్‌పై అక్రమ కేసు నమోదు చేయడం దురదృష్టకరం -- మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల మార్చ్ 15 (నిజం చెపుతాం)నరసింహ యాదవ్‌కు అండగా ఉంటాం -- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్ సందర్భంగా నిరసన తెలిపిన జడ్చర్ల మున్సిపాలిటీ కావేరమ్మపేటకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు నరసింహ యాదవ్‌పై బీజేపీ ప్రభుత్వం అక్రమంగా కేసు నమోదు చేయడం దురదృష్టకరమని రాష్ట్ర క్రీడలు, మత్స్యశాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి మరియు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వారు మున్సిపాలిటీలోని కావేరమ్మపేటలో ఉన్న నరసింహ యాదవ్ నివాసానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.

## ఎమ్మెల్యే లందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలి.. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

జడ్చర్ల మార్చ్ 15 (నిజం చెపుతాం)మొయినాబాద్ ఘటనను దృష్టిలోఉంచుకొని తెలంగాణలోని ఎమ్మెల్యేలందరికీ డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని తాను సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నట్టు తెలిపారు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి. తొలుత కాంగ్రెస్ నుంచి తనకే డ్రగ్స్ పరీక్షలు నిర్వహించాలని.. పరీక్షలు చేయించుకోవడానికి అందరి కంటే ముందుంటానని తెలిపారు. డ్రగ్స్ టెస్ట్ పాజిటివ్ వచ్చిన వారిని మళ్లీ డ్రగ్స్ ముట్టుకోవాలంటే భయపడేటట్టు కఠినంగా శిక్షించాలని కోరారు. మొయినాబాద్ ఘటనలో డ్రగ్స్ సేవించి అధికారులకు పట్టుబడిన వారు ఇతరుని గన్ తీసుకొచ్చి వాడారని.. వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తన వద్ద కూడా గన్ ఉందని.. కానీ తాను ఎప్పుడూ బయటికి తీయలేదని, గన్ ఉన్న విషయం కూడా ఎవ్వరికీ తెలియదు అన్నారు. గన్ వాడిన వారు ఇలాంటి చర్యలకు పాల్పడాలంటే భయపడే విధంగా కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



## నోట్ల రాజ్యాన్ని ఓడించండి - ఓట్ల రాజ్యాన్ని స్థాపించండి



**మాన్య శ్రీ కాన్షిరాం 92వ జయంతి.**

మహబూబాబాద్ తొర్రూర్ మార్చ్ 15(నిజం చెపుతాం) బహుజన రాజ్యాధికార సిద్ధాంతకర్త, బహుజనుల హక్కుల కోసం నిరంతరం కొట్లాడిన త్యాగశీలి మాన్యశ్రీ దాదాసాహెబ్ కాన్షిరామ్ 92వ జయంతి సందర్భంగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అన్నారం రోడ్డు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సర్కిల్ వద్ద వారి చిత్రపటానికి బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు సుంచు మురళి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ఐదు శాతం లేని అగ్రవర్ణాలు ఈ దేశ పరిపాలనను వారి చేతుల్లో ఉంటే మేమెంత జనాభా మాకు అంత రాజ్యంలో వాటా కావాలి అని బహుజన ప్రజలను చైతన్యపరిచి దళితులను గిరిజనులను వెనుకబడిన తరగతులను రాజ్యాధికారం వైపు నడిపించిన గొప్ప నాయకుడు అంబేద్కర్ ఆశయాల నిజమైన సారధి మాన్యశ్రీ కాన్సీరామ్ ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సామాజిక కార్యకర్త సురేష్ బాబు, కార్మిక సంఘ నేత మంగళపల్లి శ్యాంసుందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత



మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 15(నిజం చెపుతాం)మండలంలో గుర్తురు గ్రామానికి చెందిన గుడివాడ సోమయ్య ఇటీవల మృతి చెందడంతో తోటి స్నేహితులు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేసి,ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్నేహితులు సంయుక్తంగా మాట్లాడుతూ సోమయ్య అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని,వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద సమయంలోనైనా తోడుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శివకుమార్,పిల్లి నాగరాజు వడ్లకొండ రాంబాబు,పెంట సుధాకర్,పెండోట కిషన్ రావు, వడ్లకొండ యకాంబ్రం,మెరుగు రాజేష్ గౌడ్,తోకల కృష్ణమూర్తి, సింగరం మధు,గుద్దేటి యాకన్న, కూరపాటి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో వచ్చిన సిసి రోడ్డును పరిశీలిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి



మిడ్జిల్ మార్చ్ 15, (నిజం చెపుతాం)ఊరుకొండ మండల కేంద్రంలో ఆదివారం సీసీ రోడ్డు పనులను పరిశీలించారు బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఊరుకొండ గ్రామవాసులు రోడ్డు సౌకర్యం లేక సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి విన్నపం మేరకు సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. అందుకుప్రజల సమస్యలను పరిష్కరించడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ప్రాంత అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పని చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా అవసరమైన చోట తన వంతు సహకారం అందిస్తూ ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. అడిగిన వెంటనే ఎంపీ డీకే అరుణ నిధులతో సి.సి రోడ్లు నిర్మిస్తున్నందుకు ఊరుకొండ గ్రామ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంపీ డీకే అరుణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తొర్రూరును ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

**-తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్**

మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 15(నిజం చెపుతాం)తొర్రూరు పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ తో కలిసి స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వార్డులలో జరుగుతున్న మురికి కాల్వ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేస్తామన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల సహకారంతో నిధులు మంజూరు చేయించి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో డ్రైనేజీ,మంచినీటి, సిసి రోడ్డు లాంటి సమస్య లేకుండా కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరు సమన్వయంతో పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నల్లపు రాజు, చీకటి రమేష్, అరుణ్ కుమార్, రాజు, వెంకన్న, సాయి,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 15(నిజం చెపుతాం)ముస్లింల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాన్ ఝాన్సీ రెడ్డిలు అన్నారు.పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కేంద్రానికి చెందిన జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిని, టిపిసిసి ఉపాధ్యక్షురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి,బొకేలు అందించి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమాన్ని గత ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయని తెలుపుతూ మైనార్టీల సంక్షేమం కొరకు కృషి చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని పేర్కొంటూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ముస్లింల అభివృద్ధి కోసం విద్యా,వైద్య, ఉద్యోగ రంగాలలో 4 శాతం రిజర్వేషన్లను కల్పించి ముస్లింల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవడానికి కృషి చేయడం జరిగిందని,సబ్బండ వర్గాల సంక్షేమం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే




సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా,మహ్మద్ షబ్బీర్ అలీ,ప్రధాన కార్యదర్శి మహ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా,ఎస్డి చాంద్ పాషా, మున్సిపల్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జలీల్,కమిటీ సభ్యులు మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ అమీనుల్ ఇస్లాం, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ నదీమ్, మహమ్మద్ అఫ్జల్, మహమ్మద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తా

**తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్.**

**మున్సిపల్ చైర్మన్ ను సన్మానించిన తొర్రూరు మండల గ్రామీణ వైద్యుల సంఘం.**

మహబూబాబాద్ తొర్రూరు మార్చ్ 15 (నిజం చెపుతాం)తొర్రూరు పట్టణ అభివృద్ధికి పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆర్ఎంపీ పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్లవేళలా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణాన్ని తెలంగాణ రాష్ట్రంలోనే ఉన్నత మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంతోపాటు పట్టణ ప్రజల సమస్యలలో తమ్ముడిలా వ్యవహరిస్తూ ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఆర్.ఎం.పి పి.ఎం.పి లకు ప్రభుత్వ



గుర్తింపును ఇవ్వాలని మీరు చేసిన సూచనలను మీ సమస్యను కూడా ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి చెప్పి ప్రభుత్వం దృష్టికి చేరవేసేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ పాలకుర్తి నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు భీమయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గద్దం రాజమౌళి, తొర్రూరు మండల అధ్యక్షులు ధర్మారపు హనుమంతు, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మనబోయిన యాకయ్య, కోశాధికారి గద్దల వెంకటేష్, సభ్యులు మహంకాళి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లి కుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ వార్షికోత్సవ విజయోత్సవ (ఫెస్ట్) సందర్భంగా సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా వచ్చిన డాక్టర్ శ్రీనివాస్ మెకానికల్ హెచ్ ఓ డి మరియు (డీన్)

వరంగల్ మార్చ్ 15 నిజాం న్యూస్ వరంగల్ ఈరోజు 17వ డివిజన్ బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ నందు కాలేజ్ వార్షికోత్సవ సందర్భంగా విద్యార్థులకు సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ వివిధ రకాలైన స్పోర్ట్స్ ఈవెంట్స్ కాలేజ్ ఫెస్ట్ సందర్భంగా పెట్టడం జరిగింది దీనికి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా వచ్చిన టువంటి వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజ్ డీన్ మరియు లిమెకానికల్ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాస్ గారు విద్యార్థులను ప్రోత్సహించి ఈ క్రీడలు మానసికంగా విద్యార్థులకు దృఢ సంకల్పం ఇస్తుంది అని విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ముందు ఉండి మానసిక ప్రఖ్యాత పొందే విధంగా ఆరోగ్యవంతంగా ఉంటారని ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మెకానికల్ ూణ విద్యార్థులకు వివరించడం జరిగింది. అందరికీ శుభాకాంక్షలు తెలియడం జరిగింది ఈ సర్కిల్ టోర్నమెంట్ కి స్పాన్సర్ చేసిన వారు పసునూరి ప్రవీణ్ (టోనీ) ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి డాక్టర్ దినేష్ మెకానికల్ ఫ్యాకల్టీ నాగరాజ్ మరియు ఆర్గనైజర్స్ మహమ్మద్ ఇబ్రహీం కందిక మహోదయ కనుకుంట్ల సిద్ధార్థ తదితరులు పాల్గొనడం జరిగింది



# ఎన్నికల ప్రకటనకు ముందు ఇచ్చే హామీలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏమన్నారంటే...!

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఆదివారం విడుదల చేసింది. ఈ సందర్భంగా, ఎన్నికల తేదీల ప్రకటనకు కొద్ది గంటల ముందు కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన జనరంజక పథకాల ప్రకటనలపై చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు తీసుకున్న విధానపరమైన నిర్ణయాలపై తాము జోక్యం చేసుకోలేమని ఆయన స్పష్టం చేశారు.ఆదివారం సాయంత్రం 4 గంటలకు మీడియా సమావేశంలోమాట్లాడిన సీఈసీ, “ఎన్నికల ప్రవర్తనా నియమావళి (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) అమల్లోకి రాకముందు రాష్ట్రాలు ఎలాంటి విధానపరమైన నిర్ణయాలైనా తీసుకోవచ్చు. ఇప్పుడు కోడ్ అమల్లోకి వచ్చింది” అని తెలిపారు. ఎన్నికలు హింస, ప్రలోభాలకు తావు లేకుండా నిర్వహిస్తామని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం పురోహితులు, మౌజన్‌లకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనాన్ని రూ. 500 పెంచుతున్నట్లు ప్రకటించిన కొన్ని గంటల తర్వాత సీఈసీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అలాగే, తమిళనాడులో బీజేపీ అధికారంలోకి వస్తే మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ. 10,000 జమ చేస్తామని ఆ పార్టీ నేత కె. అన్నామలై హామీ ఇచ్చారు. గత నెలలోనే అధికార డీఎంకే ప్రభుత్వం ‘కళైనార్ మగళీర్ ఉరిమై తిట్టం’ పథకం కింద 1.31 కోట్ల మంది మహిళలకు రూ. 5,000 చొప్పున జమ చేసింది.షెడ్యూల్ ప్రకారం, పశ్చిమ బెంగాల్‌లో (294 సీట్లు) ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. తమిళనాడులో (234 సీట్లు) ఏప్రిల్ 23న ఒకే దశలో పోలింగ్ నిర్వహిస్తారు. అసోం, కేరళ రాష్ట్రాలతో పాటు పుదుచ్చేరిలో ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగుతాయి. ఈ అన్ని రాష్ట్రాల ఓట్ల లెక్కింపు మే 4న చేపట్టి, అదే రోజు ఫలితాలు ప్రకటిస్తారు. వీటితో పాటు గోవా, గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, త్రిపుర రాష్ట్రాల్లోని 8 నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు కూడా నిర్వహిస్తున్నట్లు, వాటి ఫలితాలు కూడా మే 4నే వెల్లడిస్తామని సీఈసీ తెలిపారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీఈసీ జ్ఞానేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తొలిసారి ఓటు వేయనున్న యువత ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# మూసీని మురికికూపంగా మార్చింది.. ముమ్మాటికి కాంగ్రెస్సే

**పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్ ప్రజెంటేషన్**

**ముక్కు నేలకురాసి ప్రజలకు క్షమాపణ చెప్పి పాపం కడుక్కోవాలి**

**ఇది సుందరీకరణ కాదు.. భూముల ఆక్రమణ పథకం**

**ఆరు గ్యారెంటీలకు డబ్బుల్లేవంటూనే మూసీ అభివృద్ధికి రూ. 1.5 లక్షల కోట్లా?**

**3,300 ఎకరాల భూమి, రూ. 1.5 లక్షల కోట్లపై రేవంత్‌రెడ్డి కన్ను**

**ప్రాజెక్టులో అవినీతిని, ఇండ్ల కూల్చివేతను అడ్డుకుంటాం: బీఆర్ఎస్ నేత కేటీఆర్**

హైదరాబాద్, మార్చి 14

మూసీ నదిని మురికికూపంగా మార్చిందే ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిజాం కట్టించిన అద్భుతమైన జంట జలాశయాలను ఖరాబ్ చేసింది కాంగ్రెస్ పార్టీనే అని, దశా బ్దాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వా ల పాలన ఫలితంగానే మూసి సర్వనాశనం అయిందన్నారు.గతంలో మూసిని మురికికూపంగా మార్చిన పాపానికి ప్రజలకు క్షమాపణ చెప్పి పాపాన్ని కడుక్కోవాలని రేవంత్‌కి హితవు పలికారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నది మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదని, భూముల ఆక్రమణ పథకమని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు, అభివృద్ధికి డబ్బులు లేవు, విపరీతంగా అప్పులు ఉన్నాయని చెబుతున్న రేవంత్‌రెడ్డి మూసీ కోసం వేల కోట్లు ఖర్చు పెడతా అంటున్నారని, లక్షన్నర కోట్ల రూపాయలతో మూసీని అభివృద్ధి చేస్తామంటున్నారని ఎద్దేవా చేశారు.శనివారం రాజేంద్రనగర్‌లోని హిమాయత్‌సాగర్ వేదికగా ‘మూసీ పునరుజ్జీవం పా యింట్ ప్రజెంటేషన్ వర్సెస్ పబ్లిక్ పాయింట్ ప్రజెంటేషన్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ. 16,000 కోట్లతో ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని అభివృద్ధి చేసే ప్రణాళికలు సిద్ధంచేసిందని, ఇప్పటికే ఉప్పల్, నాగోల్ ప్రాంతాల్లో 6 కిలో మీటర్ల మేర విజయవంతంగా అభివృద్ధి చేశామని వివరించారు.అయి తే ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అంచనాలతో సా మాన్యుల ఇళ్లను కూల్చివేస్తూ విధ్వంసానికి పాల్పడుతోందని విమర్శించారు. ఎలాంటి డీటెయిల్స్ ప్లానింగ్ రిపోర్టు లేకుండా, సోష ల్ ఇంఫాక్ట్ స్టడీ, ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ స్టడీ వంటి నివేదికలు, ప్రజలతో ఎలాంటి చర్చలు లేకుండా వేలమంది ఇండ్ల ను కూలగొడతామని ప్రభుత్వం భయాందోళనకు గురిచేస్తుందన్నారు.కాంగ్రెస్ ప్రభు త్వం భూసేకరణ చట్టాలు, ఇతర నిబంధనలను అన్నింటినీ పాతర వేసి వేలకోట్ల అవినీతికి తెగబడుతున్నదని విమర్శించారు. అభివృద్ధికి మేము ఏమాత్రం వ్యతిరేకం కాదు అని, అవినీతికి కాంగ్రెస్ పార్టీ భూదాహానికి, రేవంత్ రెడ్డి లక్షల కోట్ల అవినీతి ప్రణాళికలకు మాత్రం వ్యతిరేకమని కేటీఆర్ అన్నారు. కచ్చితంగా రేవంత్ రెడ్డి అవినీతిని అడ్డుకుంటామని, పార్టీలకు అతీతంగా హైదరాబాద్ నగర ప్రజలను కాపాడుకుంటా మని భరోసా ఇచ్చారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు పణంగా పెట్టి వందల ఉద్యమాలు చేసి సాధించుకున్న భూమి పుత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవినీతిని ఎదుర్కొంటామని కేటీఆర్ తెలిపారు. బాధితుల వెంట కచ్చితంగా బీఆర్ఎస్ ఉంటుందని, ప్రతి ఒక్క ప్రాంతానికి పార్టీ నేతలు పార్టీ శ్రేణులు వచ్చి మరి నిలబడతామన్నారు. ఒక రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు సమిష్టిగా కలిసికట్టుగా ప్రభుత్వం పైన పోరాడితే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ బుల్డోజర్ రాజ్యాన్ని పారదోలి ప్రతి ఒక్కరి ఇళ్లను భూములను కాపాడుతామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# 5 రాష్ట్రాల ఎన్నికల దృశ్యం

ఈ వారంలో ఎప్పుడైనా ఎన్నికల సంఘం శాసనసభ ఎన్నికల షెడ్యూలు ప్రకటిస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తమిళనాడు, అస్సాం, కేరళ, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరిలలో వివిధ పార్టీలు అభ్యర్థుల ఎంపికను కూడా కొంతవరకూ పూర్తి చేశాయి. ప్రధానమంత్రి, సంబంధిత రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సహా సుడిగాలి పర్యటనలు చేసి ప్రచారం సాగిస్తున్నారు. నోటిఫికేషన్ విడుదలయ్యేలోగా చేయగలిగిన వాగ్దానాల ప్రకటన, పథకాల అమలు కోసం హడావుడి పడుతున్నారు. సిఇసి జ్ఞానేష్ కుమార్‌తో సహా ఆయా రాష్ట్రాలలో పర్యటించి...సమీక్షలు, సన్నాహాలు కానిచ్చేస్తున్నారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాల తరలింపు కూడా వేగంగా జరిగిపోతున్నది. దాదాపు రెండు లక్షల మంది సాయుధ బలగాలు సిద్ధం చేయబడ్డాయి. గతంలో లేకుండా ఇప్పుడు ప్రత్యేక సమస్యగా తయారైన ప్రత్యేక సమగ్ర పరిశీలన (సర్) తతంగం సుప్రీంకోర్టులో సవాలు చేయబడుతున్నది. తమిళనాడు, కేరళ, అస్సాంల సమస్య ఎలాగో అయిందనిపించినా బెంగాల్ మాత్రం మండుతూనే వుంది.

ఎందుకు వగరుస్తున్నావంటే ఎల్లుండి కొండెక్కాలని అన్నట్టు ఎన్నికలకు నెలల ముందు నుంచే కేంద్రంలోని బిజెపి, ఆరెస్సెస్ పరివార్ ప్రేరణతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగడం ఈసారి సరికొత్త సమస్యలు సృష్టించింది. దానికి బలమైన కారణాలున్నాయి. మోడీ పదేళ్ల పాలన నేపథ్యంలో 2024 లోక్‌సభ ఎన్నికలు జరిగాయి. దానికి ముందు రాజ్యాంగ వ్యవస్థలోని ప్రతి అంగమూ దిగ్బంధానికి గురైంది. కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా పెట్టుకుని దాడి చేశాయి. ఇద్దరు ముఖ్యమంత్రులు జైళ్లపాలైనారు. కాంగ్రెస్, సిపిఐ(ఎం) వంటి రాజకీయ పక్షాలపై కక్ష సాధింపు సాగింది. ఎన్నికల ప్రచారంలో కూడా ప్రతిపక్షానికి సమాన అవకాశం లేకుండా పోయింది. ఎన్నికల కమిషన్ శోచనీయమైన పాత్ర పోషించింది. వెన్నెముక లేని కమిషనర్లతో నియమించబడిన ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమావళి ఘోర ఉల్లంఘనలను శిక్షించడంలో గట్టిగా నిలబడలేక విఫలమైంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలలో ముస్లింలపై విషం కక్కుతున్నా హద్దు ఆపూ లేకపోయింది. పోలింగ్ శాతానికి సంబంధించిన లెక్కలను క్రోడీకరించడంలో పారదర్శకత చూపించలేక సందేహాలకూ తావిచ్చింది. ఈ కీలక రాజ్యాంగ వ్యవస్థ విశ్వసనీయతకు విఘాతమేర్పడింది. కార్పొరేట్ మీడియావరణాన్ని పూర్తిగా బిజెపి గుత్తాధిపత్యంలోకి తెచ్చేసుకుంది. సోషల్ మీడియాలోనూ భారీ వనరులు గుమ్మరించింది. ప్రచారంలోనూ ఓటర్లకు పంచిపెట్టడం కోసమూ వేల కోట్లు వెచ్చించింది. ఇంత చేసినా వారు ఆశించిన ఫలితం రాలేదు. ‘అబ్ కీ బార్ చార్ సౌ పార్’ తలకిందులైంది. 303 స్థానాలున్న బిజెపి సీట్ల సంఖ్య ఈసారి 240కి పడిపోయింది. అంటే 21 శాతం తగ్గింది. ఎన్డీఎకు 292, ఇండియా వేదికకు 234 స్థానాలు వచ్చాయి. చివరకు టిడిపి, జెడియుల మద్దతుతోనే అధికారంలోకి రాగలిగింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే మోడీ ప్రభంజనం తలకిందులైంది.

## కుట్రలు మొదలు

లోక్‌సభ ఎన్నికల తర్వాత కీలకమైన శాసనసభ ఎన్నికల పర్వం మొదలైంది. జమ్ము కాశ్మీర్, జార్ఖండ్‌లలో బిజెపి హడావుడి ఫలించలేదు. అక్కడ నేషనల్ కాన్ఫరెన్స్, ఇక్కడ ఇండియా వేదిక విజయం సాధించాయి. దాంతో బిజెపి భయపడిపోయింది. హర్యానా ఎన్నికలలో ఖచ్చితంగా ఇండియా కూటమి వస్తుందని అన్ని సర్వేలు చెప్పినా కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీల సంకుచితత్వం కుమ్ములాటల వల్ల అది జరగలేదు. ఆ పైన ఎన్నికల నిర్వహణపైనా చాలా సందేహాలు వ్యక్తమైనాయి. ఇక ఢిల్లీలోనైతే ఏకంగా ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నే అరెస్టు చేసి గందరగోళం సృష్టించారు. ఈ కాలమంతటా జమిలి ఎన్నికల మంత్రం వినిపిస్తూనే వున్నారు. అయితే రాజ్యాంగ సవరణ చేయడానికి కావలసిన బలం అప్పుడు బిజెపికి లేదు. కనుకనే రాజ్యాంగంలో ఎక్కడా లేని, చెప్పని సర్ మంత్రం కనిపెట్టారు. బీహార్ ఎన్నికల క్రమంలో అనేక చోట్ల దానివల్ల ఓట్లు కోల్పోయిన పేదలు ఆందోళనలు చేశారు. కానీ ఎవరు పట్టించుకున్నారు? ఆ పైన పోలింగ్ మీదా సందేహాలు, కాంగ్రెస్ ఆర్జెడిల అవకతవకలు అన్నీ కలిపి మళ్లీ నితీశ్ కుమార్ కొనసాగారు. బీహార్ సర్ తంతు కాగానే అస్సాం పైన పడాలి. ఎందుకంటే విదేశీయులను పంపించి వేయాలనే చిచ్చు మొదట రాజుకున్నదే అక్కడ. ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆధ్వర్యంలో ముస్లింలకు వ్యతిరేకంగా విద్వేష వ్యాఖ్యలు పరాకాష్టకు చేరిందీ అక్కడే. చెప్పాలంటే సరిహద్దు రాష్ట్రమైన అస్సాంలో 1980ల లోనే విదేశీయుల పంపివేత వంటి రాజకీయ ఉద్యమాలు నడిచాయి. విదేశీయులను ఓటేయనివ్వబోమని రంకెలు వేసే హోం మంత్రి అమిత్ షా అక్కడ మాత్రం పూర్తిస్థాయి సర్ లేకుండా చేశారు. తదుపరి జనాభా లెక్కలు తేలేదాకా అక్కడ సర్ అమలు చేయబోమని, చట్టాలు అడ్డు వస్తాయని దాటేసింది ఎన్నికల సంఘం. ఎస్ఐఆర్ అనే సర్ దాకా వెళ్లకుండా ఎస్ఆర్‌తో సరిపెట్టింది. కానీ ఆ గ్యాప్ రాకుండా ముఖ్యమంత్రి పదవి కోసం హిమంత కాంగ్రెస్ నుంచి దూకడం, ఎజిపి బిజెపిని నెత్తిన తెచ్చిపెట్టడం ఈ పరిస్థితికి దారితీసింది.

## ఆ మూడు రాష్ట్రాలు..

తర్వాత బిజెపి చూపు తమకు కొరకరాని కొయ్యల్లాంటి మూడు రాష్ట్రాలపై పడింది. అవే కేరళ, బెంగాల్, తమిళనాడు. అక్కడ మామూలుగా ప్రజలు ఓటేయలేని పరిస్థితిని కల్పించాలి. నోటీసులు, సమీక్షలు లేకుండా ఆదరాబాదరగా ఓట్లను తొలగించవద్దని సుప్రీంకోర్టు కూడా లాంఛనంగా వ్యాఖ్యానించింది. కానీ ఏదో ఒక సాకుతో అదే చేస్తూ చివరకు భారీగా తొలగించారు. బీహార్‌లో మొదలై 12 రాష్ట్రాలలో సాగిన సర్ తతంగం భారత పౌరుల ఓటింగు హక్కుకు పెద్ద ప్రమాదంగా తయారైంది. తొలుత ప్రచురించబడిన బెంగాల్‌లో ఓటర్ల జాబితాలో తొలగింపుల తర్వాత మిగిలిన సంఖ్య 6.56 కోట్లు. సగటున ఓట్లలో 13.5 శాతం లేకుండా పోయాయి. ఆసక్తికరమైందేమంటే ఉత్తర ప్రదేశ్‌లో అత్యధికంగా 2.89 కోట్ల ఓట్లు తొలగించబడటం. తర్వాత స్థానంలోని తమిళనాడులో 90 లక్షల ఓట్లు తొలగించబడ్డాయి. చేర్పులు అతి తక్కువ. అధ్యయనాలు చేసినపుడు ఇసిఐ లెక్కలు, జనాభా లెక్కలకు పొంతన లేదని తేలింది. యు.పి విషయం తీసుకుంటే గ్రామీణ ప్రాంతంలో మూడు కోట్ల ఓట్ల తేడా వచ్చింది.మళ్లీ శాసనసభ ఎన్నికల దగ్గరకు వస్తే. తను ఎన్నడూ గెలవని ప్రధాన శక్తిగా లేని కేరళ, తమిళనాడులలో కాలూనడానికి మామూలు ప్రచారాలు, ఎత్తుగడలు చాలవని బిజెపికి బాగా తెలిసిపోయింది. బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్‌తో కలసి కపట నాటకాలు ఆడి కమ్యూనిస్టులను దెబ్బతీసినా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు. అయితే అక్కడ మళ్లీ మార్క్సిస్టులు మాత్రం బలపడకుండా చూడాలి. అందుకే టిఎంసి, బిజెపిలు లాలూచీ కుస్తీ చేస్తూ ప్రజలను తికమక పెట్టాయి. ఉద్రిక్తతలు పెంచాయి. బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో మతతత్వ రాజకీయాలను కూడా రగిలించాయి. ఈ క్రమంలో ముస్లింల, మహిళల ఓట్లు విపరీతంగా తగ్గించబడ్డాయి.